303315

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

సాధనా దానస్
మెరిసే దంతములకు
మరియు ఆరోగ్యవంతమైన చిగుళ్ళకు
పాదవ రసాలయ, కలకత్తా

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

ఉదయం ✻✻✻ విజయవాడ సోమవారం 9—3—1970 Regd. H. No. 306 THE ANDHRA PATRIKA సంపుటి 56 సంచిక 331 6 పుటలు 12 వెల

ఇళ్ల స్థలములు అమ్మకమునకు
కాకినాడ డెంబురిపారం బంక్షన్‌పేట్ మునిసిపల్ రోడ్డులో మంచినీరు, స్ట్రీటు లైటింగ్ రోడ్డు సౌకర్యములు గల శ్రీ పద్మరాజ నగర్‌లో రాష్ట్ర టవున్‌ప్లానింగ్ డైరెక్టర్ అప్రూవల్ పొందిన లేఅవుట్ ప్రకారం సువారు 600, 670 చ.గ. విస్తీర్ణములో ఇళ్లస్థలములు అమ్మకమునకు గలవు.
సంప్రదింపులకు: మద్దుల సు బహ్మణ్యం, C/O శ్రీ రామచంద్ర జనరల్ ఫైనాన్స్ కార్పొరేషన్, పోస్టాఫీసు ఎదుట, సుభాష్‌రోడ్డు, కాకినాడ—1, ఫోన్: 500.

"రాష్ట్ర ఉద్యోగుల సమ్మె నిర్ణయం తిరుగులేనిది": శ్రీరాములు ప్రకటన

ప్రభుత్వం బెదిరింపులకు లొంగబోమని వివరణ

ఫార్మసిస్టులు సమ్మెలో పాల్గొనరు: సంఘం ప్రధాన కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మార్చి 8 : ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వాడిరెడ్డి రామారావు ఈ క్రింది ప్రకటన చేశారు.

సంయుక్త కార్యాచరణ సంఘం తలపెట్టిన సమ్మెలో ఆంధ్రప్రదేశ్‌లోని ఫార్మసిస్ట్‌లు, కాంపౌండర్లు పాల్గొనడంలేదు. కాంపౌండర్లు, ఫార్మసిస్టుల సమస్యపై మా సంఘానికి, ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులుజరుగుతున్నాయి. అవసరమైతే తగిన సమయంలో సంఘం నిర్ణయం తీసుకుంటుంది."

విద్యుత్ ఉద్యోగుల సమ్మె వ్యతిరేకత

రాజమండ్రి, మార్చి 8 : రాష్ట్ర విద్యుత్ బోర్డుకు చెందిన విద్యుత్ ఉద్యోగుల సంఘ సభ్యులు 9 వేల మంది 10వ తేదీన ఎస్.జి.ఓ.లు జరిపే సమ్మెలో పాల్గొనరని సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

వేతనాల స్కేళ్లలో లోపాల సవరణ జరగాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 8 :

సవరించిన వేతన స్కేళ్ళలోగల లోపాల సవరణను సాధించడానికై రాష్ట్రంలోని 250 వేలమంది ప్రభుత్వోద్యోగులు ఈనెల 10 వ తేదీన ఒకరోజు సమ్మె చేయగలరని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్తకార్యాచరణ సంఘం కన్వీనరు శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో పునరుద్ఘాటించారు.

శ్రీ శ్రీరాములు నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ వేతనాల సవరించిన ఎనిమిది మాసాలలోనే మళ్ళీ వేతనాల పెంపుదల; సమస్యపై ఒక రోజు సమ్మె చేయడం అనుచితమంటూ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటన తనకు ఆశ్చర్యం కలిగించినదని అన్నారు.

ఉద్యోగుల సమ్మె వేతనాల పెంపుదలకు ఉద్దేశించినదికాదని ఆయన స్పష్టంచేశారు. తాత్కాలిక ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటే సర్వీసునుంచి తొలగించబడతారని ప్రభుత్వం చేసిన ప్రకటనను ప్రస్తావించి, నష్టపడేవారికి తమ వాదాన్ని వెల్లడించే అవకాశాన్ని మొదట ఇవ్వకుండా ఎలాంటి చర్య తీసుకొనడానికైనా ప్రభుత్వానికి హక్కులేదని శ్రీరాములు అన్నారు.

ప్రస్తుతం దాదాపు మూడువేల మంది తాత్కాలిక ఉద్యోగులు వున్నారు.

1969 జూన్‌లో ప్రకటించిన సవరిత వేతనాలు సవరించడానికి సంబంధించిన సూత్రాలకు అనుగుణంగా లేవని, పదేళ్ళ కొకసారి వేతన స్కేళ్ళు సవరించబడుతున్నవని ఆసమానత్వాలను తగ్గించే దృష్టితోను, తక్కువ వేతనాలు గల ఉద్యోగుల పరిస్థితులు మెరుగు పడాలన్న దృష్టితోను వేతనాలు సవరించబడాలని ఆయన చెప్పారు. కాని సవరించిన వేతనాలు వేతనాల మధ్య వ్యత్యాసాలు పెంచడానికి తోడ్పడేవిగా వున్నవి. తక్కువ వేతనాలుగల ఉద్యోగులకు లభించినదేమీలేదు. పదేళ్ళ సర్వీసుగల నాల్గవ తరగతి ఉద్యోగి 2 రూపాయల వెయిటేజీతో నహా 4 రూపాయలు అధికంగా పొందుతున్నాడు. అదే విధంగా అదే స్పరీసు గల ఎల్. డి. సి. కి వెయిటేజి 4 రూపాయలు కలుపుకొని మొత్తం ఆరు రూపాయలు మాత్రం లభిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వోద్యోగులు దేశంలోని ఏ రాష్ట్రంలోకంటే కూడా ఎక్కువ వేతనాలు పొందుతున్నారని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నిజం కాదని చెబుతూ, మహారాష్ట్రలో నాల్గవ తరగతి ఉద్యోగి ప్రారంభ వేతనం రు. 75 కాగా, కేరళలో రు. 70, మైసూరులో రు. 65 కలదని, వున రాష్ట్రంలో మాత్రం 60 రూపాయలేనని, ముఖ్యమంత్రి ప్రకటన నిజమో కాదో తెలుసుకొనడానికి ఈ ఉదాహరణ చాలునని శ్రీరాములు పేర్కొన్నారు.

సవరించిన వేతనాలవల్ల ప్రభుత్వానికి ఆదనంగా రు. 5 కోట్లు ఖర్చుఅవుతున్నదని ప్రభుత్వం చేసిన ప్రకటనను ప్రస్తావించి, ఈ డబ్బును 217 వేలమంది ఉద్యోగులకు సమంగాను సక్రమంగాను పంపిణీచేస్తే ప్రతిఉద్యోగికి సగటున రు. 20 అధికంగా లభించ గలదని, కాని వాస్తవానికి సగటున మూడు రూపాయలు మాత్రమే లభిస్తున్నదని ఆయన చెప్పారు. దీన్నిబట్టి ఆయిదుకోట్ల రూపాయల అదనపు ఖర్చు అన్న వాదమన్నా తప్పు కావాలి, లేదా పెద్దజీతాల ఉద్యోగులకు ఎక్కువభాగం వెళ్లవుండటమైనా నిజం కావాలి అని శ్రీరాములు అన్నారు.

గత ఏడాది జూన్‌లో ముఖ్యమంత్రి ఉద్యోగుల ప్రతినిధులతో మాట్లాడుతూ, వెయిటేజి పథకాన్ని సడలించగలమన్న అభిప్రాయం వ్యక్తపరిచారని, కాని ఎన్నిసార్లు ఉద్యోగ ప్రతినిధులు మళ్ళీ కలుసుకున్నప్పటికీ ప్రభుత్వం ఏమీ పట్టించుకొనకపోవడం దురదృష్టకరమని అన్నారు.

ప్రభుత్వం ఉద్యోగులపై అల్పకాల ఔదరింపులు చేయడాన్ని ఆయన నిరసిస్తూ, వీటివల్ల పరిస్థితి మరింత విషమిస్తుందని, ప్రభుత్వం తనవిధంగా ఔదరింపులు కొనసాగిస్తే, ఉద్యోగులు తమ పోరాటాన్ని కొనసాగించకతప్పదని శ్రీ శ్రీరాములు హెచ్చరించారు.

(మిగతా 2వ పేజీలో)

ధన్‌బాద్‌లో 'నకిలీ' బ్యాంకు పథకి వేత

ధన్‌బాద్, మార్చి 8 : ధనబాద్ కేంద్రంగా ఆనేకులను మోసం చేస్తూ డబ్బు చేసుకుంటున్న 'నకిలీ' బ్యాంకునొకదానిని పోలీసులు పట్టుకున్నారు.

బీహార్‌లోని ఇతర చిన్న పట్నాలలో కూడా దీనికి, బ్రాంచిలున్నాయి. ఈ బ్యాంకు పేరు అశోక్ "బ్యాంకింగ్ కార్పొరేషను;; దీని మానేజర్‌ను అరెస్టు చేశారు. నెలకు 5 రూపాయలవంతున కట్టేవారికి సంవత్సరాంతమున ఎక్కువ మొత్తాలు ఇస్తామని వీరు ఆశపెడుతున్నారుట. దీనికి చెందిన మరో యిద్దరు వ్యక్తులను ఇంకా అరెస్టు చేయవలసి వున్నది.

—:o:—

ప్రభుత్వ రంగంలో కాగితం, సిమెంటు పరిశ్రమలు

కేంద్ర మంత్రి ప్రకటన

జమ్‌షెడ్‌పూర్, మార్చి 8 : దేశంలో వివిధ ప్రాంతాలలో కాగితంమిల్లులు పెంచేందానికి ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు కేంద్ర పరిశ్రమల, కంపెనీల వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ఇటీవల ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

సిమెంటు పరిశ్రమల రంగంలో కూడా ప్రభుత్వం పెట్టుబడులు పెట్టగలదని ఆయన తెలిపారు. సిమెంటు విషయంలో కూడా కార్పొరేషన్‌ను స్థాపించడం జరుగుతుందన్నారు.

అమెరికా, కెనడాలనుంచి [illegible] డాక్టర్లబృందాన్ని [illegible] హైదరాబాదులో రాష్ట్ర [illegible] యాత్రీకులు శాసనమంత్రి శ్రీమతి [illegible] లో డా॥ మి స్రీ [illegible] కలు [illegible] కు వ్వ వ్వ టి దృశ్యం

16వతేదీలోగా అజయ్‌ముఖర్జీ రాజినామాకు పార్టి ఆదేశం

మరికొందరు మంత్రుల రాజీనామాలుకూడా ఆమోదించాలని

బంగా కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

కలకత్తా, మార్చి 8 : ప్రభుత్వంనుంచి తప్పుకోవలసిందిగా ముఖ్యమంత్రి, బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజయ్‌ముఖర్జీని బంగ్లా కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఆదేశించింది.

మార్చి 16 వ తేదీలోగా పశ్చిమబెంగాల్

శ్రీ ముఖర్జీ అధ్యక్షతన బంగ్లా కాంగ్రెసు కార్యవర్గం రెండు రోజులపాటు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం ఈ మేరకు తీర్మానం ఆమోదించింది.

పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటనలో మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ తర్వాత రెండవ పెద్ద పార్టీ బంగ్లా కాంగ్రెస్.

ముగ్గురు బంగ్లా కాంగ్రెస్ మంత్రులు శ్రీ సుశీల్‌కుమార్‌ధారా (వాణిజ్య,) పరిశ్రమల మంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి) శ్రీ చారుమిహిర్‌సర్కార్ (సమాజాభివృద్ధిశాఖ) శ్రీ భజ్‌తోష్‌సోరేన (అటవీశాఖ)ల రాజీనామాలను ఆమోదించాలని ముఖ్యమంత్రిని ఈ తీర్మానం కోరింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో కలిసి పనిచేయడానికి తమ అయిష్టతను వ్యక్తం చేస్తూ పై ముగ్గురు మంత్రులు ఫిబ్రవరి 19న ముఖ్యమంత్రికి సంయుక్తంగా రాజీ

మిగతా 2 వ పేజీలో

బంజరు భూముల పంపిణీ సమీక్షించే తాలూకా కమిటీలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి పి.సి.సి. కార్యవర్గం సిఫార్సు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: ప్రభుత్వ బంజరు భూములను, భూములులేని పేదలకు పంపిణీ చేయుటకు సంబంధించి నియమించబడిన గ్రామ కమిటీలను తాలూకా సమీక్ష కమిటీలను రద్దు చేయవలసిందని ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెస్ కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

కొత్త కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి ఇచ్చిన విలేకరులతో మాట్లాడుతూ, శాసన సభలోను, వెలుపలనూకూడా యీ కమిటీల వ్యవహారిస్తున్న తీరు గురించి, జరుగుతున్న జాప్యం, అనిశ్చితి గురించి తీవ్రంగా విమర్శలు వస్తున్నవనీ అందుకని యిప్పుడువున్న కమిటీలనుతొలగించి వాటిస్థానే, ప్రత్యేక కమిటీలను ఏర్పరచవలసిందిగా కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్టపరిచేసిందని తెలియజేశారు.

ట్రాక్టర ఉత్పత్తి లక్ష్యాల సాధన

హైదరాబాద్ సభలో తిమ్మారెడ్డి సూచన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: దేశంలో వ్యవసాయాన్ని త్వరితగతిని యాంత్రికం చేయాలని పండితనెహ్రూకనిన కలలు ఉత్పత్తిఅయిన ట్రాక్టర్లుకొరతగా వుండటంవలన ఫలించలేదని, నేటిసాయంకాలం ఇక్కడజ్యూబిలీ హాలులో ఆంధ్రప్రదేశ్ ట్రాక్టర్ యజమానుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

సంఘం అధ్యక్షులు శ్రీ డి. లక్ష్మీనరసింహారెడ్డి సమావేశానికిఅధ్యక్షతవహించారు.

మంత్రికి స్వాగతం చెబుతూ శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి, డీసిల్‌ఆయిల్ అధికధరలవలన పెట్రోల్ విడిభాగాలకొరతమూలంగాట్రాక్టర్ యాజమానులకుకలిగే యిబ్బందులను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 5 వేలనుంచి 6 వేల వరకు ట్రాక్టర్లు వున్నవనీ, మరో 3 వేల ట్రాక్టర్లను స్టేట్ బ్యాంక్ ఇచ్చిన ఋణాలు వినియోగించుకోవచేయటంజరిగిందనిచెప్పారు.

ట్రాక్టర్ యజమానులకు పెట్రోలను, విడిభాగాలను సప్లయిచేసేందుకు వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ ఒక డిపోను నెలకొల్పాలని ఆయన సూచించారు.

వర్ధమానదేశం అయిన భారత్, పెట్టుబడుల కొరత వలన సాంకేతికజ్ఞానల కొరత వలన చిన్న యంత్ర సామగ్రిని తయారుచేసే భారీ యంత్రాల కొరతవలన చిక్కులను ఎదుర్కొంటున్నదని శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రసంగంలో చెప్పారు.

ట్రాక్టరు ఫ్యాక్టరీలు ఉత్పత్తిలక్ష్యాలను సాధించలేక పోతున్నవి. నిర్దేశించిన లక్ష్యాలను 50 శాతం ఉత్పత్తి చేసినప్పటికీ భారతదేశం ట్రాక్టర్లను ఎగుమతి చేయగలిగే స్థితిలో వుండేది. జిల్లా తాలూకా స్థాయిలనుంచికూడా ట్రాక్టర్ల యజమానులు సంఘాలనుఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు.

శ్రీ జె. యతిరాజారెడ్డి వందన సమర్పణ చేశారు.

పైప్రెస్ అధ్యక్షునిపై కాల్పులు

విశాఖపట్నం, మార్చి 8 ప్రెస్ అధ్యక్షుడు శ్రీ మహారిమోహన్ పాత్ర తేలుపనాయక్ నేటి ఉదయం ప్రయత్నం జరిగింది.

నేడు శ్రీ మహారిమోహన్ హెలికాప్టర్ విమానంమీద బయలుదేరి వెళుతున్న సమయంలో ఒక వ్యక్తి మెషిన్ తుపాకి నుంచి ఆరు గుండ్లు గురిచూచి కాల్చాడు.

శ్రీ మహారిమోహన్‌కు గాయాలు తగలలేదు. ఆయన హెలికాప్టర్ విమానాన్ని నడిపే శ్రీ నైనానికుడు గాయపడ్డాడు. అయినా ఆ విమానాన్ని భద్రంగా భూమిపై క్షేమంగా దిగి దింపివేశాడు.

అర్బిటిక్ శ్రీ మహారిమోహన్ ఆ అధ్యక్షుడు కారులో విశాఖపట్నంలో [illegible] యానికి వెళ్లి, ఒక స్వాతంత్ర్యసమరయోధుని సంస్మరణ సభలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలవడానికి ఢిల్లీకి ఆదివారం సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్లారు.

"తెలంగాణా రక్షణ సంఘటనకు [illegible] చేసిన వారిపై చర్య తీసుకోవడానికి [illegible] కాంగ్రెస్ కార్యవర్గం వారు [illegible] తీర్మానంపై కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిలోను, శ్రీమతి ఇందిరాగాంధీలోను, ముఖ్యమంత్రి వెంటనే చర్చించాలని [illegible] కోరినట్లుగా ముఖ్యమంత్రి [illegible] తిరిగివస్తారు.

29వ తేదీన రాష్ట్ర కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

కార్యవర్గం నిర్ణయం: 12 మంది ఎ.ఐ.సి.సి. సభ్యుల పార్టీ సభ్యత్వం రద్దుకు సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8 : స్వర్గీయ బి.సి. గురుమూర్తి స్థానంలో కొత్త అధ్యక్షుని ఎన్నుకునేందుకు ఆంధ్రప్రదేశ్ కొత్త కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశం మార్చి 29వ తేదీ ఉదయం 11 గంటలకు ఇక్కడ జరుగుతుంది.

మార్చి 29వ తేదీ సాయంత్రం ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లాపరిషత్ అధ్యక్షుల సమావేశంకూడా జరపాలని నిర్ణయించారు.

తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ పైడి నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమైన కొత్త కాంగ్రెస్ కార్యవర్గం పై నిర్ణయం తీసుకున్నది.

ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సుకు వ్యతిరేకంగా పనిచేసిన కారణంగా శ్రీ వి.బి. రాజు, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎన్.రామచంద్రారెడ్డి, శ్రీ జె. రామేశ్వరరావు, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ పి.వి.జి. రాజు సహా 12 మంది ఎ.ఐ.సి.సి. సభ్యులను పార్టీ ప్రాథమిక సభ్యత్వాలనుంచి తొలగించవలసిందిగా ఎ.ఐ.సి.సి.కార్యవర్గం సిఫార్సు చేసిందని చెప్పారు.

పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుంచి తొలగించవలసిందిగా ఎ.ఐ.సి.సి. సిఫార్సు చేయబడినవారిలో శ్రీయుతులు జి. రాజారాం, సి. రామభూపాలరెడ్డి, ఎం.వి. సుబ్బరాజు, ఎన్.పి. వంగ్రలాయనాయుడు, (ఎం.పి.), జి.సి. కొండయ్య, ఆర్. దశరథరామిరెడ్డి (ఎం.పి.) ఇతర ఎ.ఐ.సి.సి. సభ్యులు.

రాష్ట్ర శాసనసభలో ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్న మాజీ కాంగ్రెసు సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకోవడానికి ముఖ్యమంత్రి, కాంగ్రెసు శాసనసభాపక్షం నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి కార్యవర్గం అధికారం ఇచ్చింది.

ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిలో సంప్రదించి ఎన్నిక లేదీని నిర్ణయించవలసిందిగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను కోరింది.

నెల్లూరు, అనంతపురం, మెదక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులైన శ్రీయుతులు ఎం. గోపాలకృష్ణారెడ్డి, ఎ. చిదంబరరెడ్డి, ఇరేని లింగయ్య, కె. వెంకట్రామరెడ్డిలను పార్టీ ప్రాథమిక

(మిగతా 2వ పేజీలో)

మార్క్సిస్టుగుంపుపై పోలీసు కాల్పులు

ఒకరి మృతి; మరొకరికి గాయాలు: కేరళలో సంఘటన

అలెప్పీ, మార్చి 8 గత అర్ధరాత్రి అలెప్పీ జిల్లా, చెంగన్నూరు తాలూకాలోని పండనాడ్ గ్రామంలో దర్జన్యానికి దిగిన మార్క్సిస్టు గుంపును చెదరగొట్టటమే పోలీసులు కాల్పులు జరిపినప్పుడు, ఒక వ్యక్తి మరణించటం, మరొకరు తీవ్రంగా గాయపడటం జరిగినట్లు ఇక్కడకు అధికారికంగా అందిన తొలివార్తలలో తెలియవచ్చింది.

కొన్ని కేసులలో అవసరం అయిన ఒక మార్క్సిస్టుపార్టీ సభ్యుని అరెస్టుకు దారితీసిన సమాచారం అందజేసిన ఒక వ్యక్తి ఇంటిపై దాడిచేయుటకు బెదరింపు జరిగినదనీటట, ఆ గ్రామంలో పోలీసు కాపలా ఏర్పాటు చేయబడిందనీ, ఆ కాపలా పోలీసు బృందంపై, గుంపులు దాడిజరిపాయనీ, తిరువనంతపురంకు అందిన వార్తలు పేర్కొన్నవి. 60 మంది దాకాపున్న ఆ గుంపు కర్రలు మొదలైన ఆయుధాలతో పోలీసులపై దాడి జరిపింది.

అప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు. ఒకరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు గాయపడటం జరిగింది.

ఇదే పద్ధతిన జిల్లాకలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు, సంఘటన స్థలానికి వెళ్ళారు.

గుంపు జరిపిన దాడిలో ఒక పోలీసు జంట్రోలుకు కర్రతో పొడవబడి గాయం అయింది అని పోలీసులు అన్నారు. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి చేర్చారు.

బీద, సంపన్న దేశాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాలు

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆందోళన

న్యూయార్క్, మార్చి 8:

సంపన్న దేశాలు బీద దేశాలమధ్య అంతరాలు విస్తృతం కావడంవల్ల రాష్ట్రపతి శ్రీ వి. వి గిరి నేడు తన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రపంచ సుస్థిరతకు ఇది ప్రమాదకరమని తాను భావిస్తున్నానని శ్రీ గిరి ఇక్కడ ఐక్యరాజ్యసమితి రజతోత్సవాలకు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ప్రతినిధి డాక్టర్ జాన్ పాస్‌డల్‌మిడ్, వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు కూడా దీనికి హాజరయ్యారు.

దారిద్ర్యం ఎక్కడ వున్నా అది ప్రగతికి ప్రమాదకరమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ నియమావళిని గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, ఇది బక్కచోట ప్రగతిమార్గం గురించి జరిగినప్పటికీ, సంపన్నులు, బీద దేశాల మధ్య అంతరాలను తగ్గించేందుకు తప్పక ఏమి జరగలేదన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు విస్తృత విధాన అవలంబించి, ప్రపంచంలో స్వేచ్ఛ వాణిజ్యానికి అవరోధం కలిగించే సరళతలను తొలగించవలసినలక్షణాలాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ఆఫ్రికాలోని జాతి విద్వేషం, వలసతత్వం ప్రపంచ శాంతికి సవాలు ప్రమాదకరమైనవి యుగా ఆయన పేర్కొంటూ ప్రపంచ ప్రజలంతా [illegible] కలిసి పనిచేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఐక్యరాజ్యసమితి [illegible] రోజు ప్రపంచం ఏ పరిస్థితులలో వుండి వుంటుందో గ్రహించడం కూడా అసాధ్యమని ఆయన అన్నారు.

విభిన్న సిద్ధాంతాలు కల దేశాలతో సహజీవన సూత్రాన్ని, ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోనకుండా వుండే సూత్రాన్ని అన్ని దేశాలు గౌరవించినచో, భవిష్యత్తు అంధకార బంధురంకాదు అని రాష్ట్రపతి హెచ్చరించారు.

—:o:—

రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయ స్నాతకోత్సవం

హైదరాబాద్, మార్చి 8 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాల స్నాతకోత్సవ ప్రసంగం మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కావిస్తారు.

రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ అధ్యక్షత వహిస్తారు. స్నాతకోత్సవం మార్చి 15వ తేదీన జరుగుతుంది.

లిట్‌క్విజ్ నెం. 62 కీ-సొల్యూషన్

Actual	Civilization	Corruption	Religion	Moral
Faces	Happy	Happiness	Hunger	Homeless
Lie	Living	Reform	Social	Truth
Thought	Wealth	Wisdom		

LITQUIZ NO. 63 Rs. 50,000
1ST PRIZE. Rs. 30,000
UP TO 3 ERRORS Rs. 20,000
5TH COUPON FREE

ఎంట్రీ ఫారము ఆంధ్ర పత్రిక వారపత్రిక యందు చూడండి.

హెచ్చరిక
అంబికా దర్బార్ బత్తీలు ఉపయోగించువారికి మా మనవి
మా ప్రొడక్టులు యిమిటేషన్ రకాలు బత్తీలు చాలా మార్కెట్లలో అమ్ముచున్నట్లు తెలియవచ్చినది గనానాదకపుదారుల్లు మా అంబికా దర్బార్ బత్తీలు ప్యాకెట్లుకొనేటప్పుడు సరిగా అంబికా దర్బార్ బత్తీ అనివీ, తయారుచేయువారు అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు, ఏలూరు అనివీ సరిగా చూసికొని పలసినదిగా కోరుచున్నాము
అంబికా దర్బార్ బత్తి
AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS (REGD) ELURU
తయారుచేయువారు:
అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిస్టర్డు
పవరుపేట :: ఏలూరు (ప. గో జిల్లా)

హెచ్చరిక

కొందరు దురుద్దేశముతో లండన్ మిషన్ సొసైటీ కార్పొరేషన్‌కు చెంది వారి స్వాధీన అనుభవంలో యుండే ఆస్తిని, మరియు వారికి సంబంధించిన వారి స్వాధీన అనుభవంలో యుండే దక్షిణ ఇండియా చర్చి సంఘము (C. S. . T. A. ఆస్తులను వరదీకరించేయవలెనని ప్రయత్నం చేసేటట్లు మాకు తెలియచున్నందున కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో యుండే సైదారి ఆస్తులను ఎవరైనను కొనినను, స్వాధీనములో యుంచుకొనినను, వారికి ఏలాటి హక్కు కలుగనేరదు. మరియు ఈ సంబంధపు కొంత ఆస్తి కోర్టు వ్యవహారాలలోకూడ ఉంటూ ఉన్నది. కావున ఎవరేనా తెలిసియో, తెలియకనో సైదారి ఆస్తులను కొనిన ఎడల వారికి ఏలాటి హక్కు కలుగక పోవడానికి గాక అందువలన మాకు కలుగబోయే కష్ట నష్టములకు కొనువారు బాధ్యులగుదురు అని తెలియచేయడమైనది.

Miss. Mollie Smith, Power of Attorney Holder, for London Mission Society Corporation. Rt. Rev. C. S. Sundaresan, Bishop in Rayalaseema Diocese. and Holder of the Power of Attorney for the Church of South India Trust Association.

భారత ప్రభుత్వము

కంటికీత పోలా శాఖ

1. అమ్మంబెట్టందు హెచ్. పి. ఓ. మరియు పి. ఎం. నివాసభవనము నిర్మించుటకై విద్యుత్ కాంట్రాక్టుకు ఇంజనీరు సివిల్ డివిజన్ (పి & టి) బర్కత్‌పురా, హైదరాబాద్-27 వారినే, టెండర్లు అంగీకరించు తేది 18-3-70 సా. 3 గంటవరకున్నూ, టెండర్లు తెరుచు తేది, వేళ అదేరోజు సా. 3-30 గంటలవరకు పాడిగింపబడినది. ఫిక్సెడ్ డిపాజిట్ రు. 2,71,260, ఎర్నెస్టు మనీ రు. 6782. హామ్మాబాద్‌నందు నిర్మించి వివాహ్యహామ్ (1వ టైపు 4 టెంబర్లు II వ టైపు 4 టెంబర్లు) నిర్మించుటకు జా, పై ప్రకారం టెండర్లు అంగీకరించి తగ్గ పడము. ఎర్నెస్టు మనీ రు. రు. 67,867. ఎర్నెస్టు మనీ: రు. 1,697. 1 వ టెంబరు వరకే టెండరు షెడ్యూళ్ల ఖరీదు రు. 15. 2 వ టెంబరు వరకే టెండరు షెడ్యూళ్ల ఖరీదు రు. 5.

టెండరుదాకుమెంట్లు తేది: 16-3-70 నుండి, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ఇచ్చినవారి మరియు కంట్రాక్టరుగా నమోదు అయిన దాఖలాలు చూపి, పొందవచ్చును. ఇతర వివరములన్నియు సూపరింటెండెంట్ వద్ద లభించగలవు.

davp-710(795)/69.

కాకినాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

--70-71 సంవత్సరమునకు ఈ మునిసిపాలిటీ ఉపయోగార్థము ఈ క్రింద పేర్కొన్న అయిటములకు సీలువేసిన టెండర్లను తేది 24-3-1970 సా. 4 గంటల వరకు సెక్రటరివారు గాని లేదా వారి ప్రతినిధిగాని స్వీకరించి వాటిని అదేరోజు సా. 4-30 గంటలకు తెరవబడును. సెక్యూరిటీ డిపాజిటును మునిసిపల్ ఖజానాలో తేది 24-3-1970 సా. 4 గంటలలోగా చెల్లించవలెను. టెండరు డాకుమెంట్లను తేది 21-3-1970 సా. 5 గంటల వరకు ఈ కార్యాలయము నుంచి పొందవచ్చును. ఇతర వివరములను అన్ని పనిరోజులలోనూ, ఆఫీసు వేళలలో ఈ క్రింది సంతకపుదారునుంచి పొందవచ్చును.

క్ర. నెం	సామగ్రి వివరములు	సెక్యూరిటీ డిపాజిటు	టెండరు డాకుమెంటు ఖరీదు
1.	స్టేషనరీ వస్తువుల సరఫరా	రు. 500	రు. 3-09
2.	టైపురైటింగ్ వస్తువుల సరఫరా	రు. 150	రు. 2-06
3.	సిరాలు (Inks) సరఫరా	రు. 50	రు. 1-03
4.	ప్రింటింగ్ మరియు బైండింగ్ పనులు.	రు. 150	రు. 2-06

(సం) పి. సుబ్బారావు,
మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ &
సెక్రటరి ఇన్-ఛార్జి.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DYR /2/1970

ఈ క్రింది పనులకు తేది 16-3-1970 సా. 3 గంటల వరకు వేర్వేరుగా సీలు వేసిన పబ్లిక్ టెండర్లను ఈ క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

టెండరు నెం.	పని వివరము	పని సుమారు విలువ	ధరావతు	పని పూర్తి చేయవలసిన కాలము
1.	రోండ్ యార్డు రీ మోడలింగ్ పనుల సందర్భముగా ప్రస్తుతం వున్న సైడు లైనును డైవర్టు చేయడం కోసం సుమారు 300 మీటర్లు పొడవున, 16 అంగుళములు వ్యాసము గల సి. ఐ. సైడు లైనును వేయుట. జాయింట్ చేయుట — బ్రెంపిలు త్రవ్వడం, వాటిని మరల పూడ్చుటం, బాండ్స్, టీస్, వాల్వులు వగైరా స్పెషల్స్‌లో జాయింటుపనులు మొదలగునవి పనులు.	రు. 45000	రు. 1125	అంగీకారపు ఉత్తరము ఇచ్చిన తేది నుంచి ఒక నెల

పోస్టుద్వారా టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరుతేది 13-3-1970
ఖుద్దున టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది 14-3-1970
ధరావతు డబ్బు చెల్లించుటకు ఆఖరు తేది...16-3-1970 మ. 12 గంటలకు.
టెండర్లు స్వీకరించుటకుఆఖరుతేది.... 16-3-1970 మ. 3 గంటలకు.
టెండర్లు తెరువబడు తేది, సమయము..... 16-3-1970 మ. 3-30 గం.

డివిజనల్ ఇంజినీర్ (డబ్లింగ్) వారి కార్యాలయము, దక్షిణ మధ్యరైల్వే, కెన్నెడీరోడ్, పూనా-1 వారి నుంచి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లను దాఖలు చేయవలెను.

టెండరు ఫారముల ఖరీదు రు10-00 ఈరుసుమును లోకముగా చీఫ్ క్యాషియర్ దక్షిణమధ్యరైల్వేసికింద్రాబాద్, విజయవాడ, సోలాపూర్, హుబ్లివారలకు లేదా ఈ రైల్వే మీద గల ఏ స్టేషను మాస్టరుకు గాని చెల్లించి కాష్ రసీదును టెండరు ఫారములకుగాను పంపే అభ్యర్థనకు జతపర్చి సంపాదించవలెను. ఈ కార్యాలయముచే టెండరు ఫారముల ఖరీదు వరూపే తీసుకొనబడదు. టెండరు ఫారములకు చెల్లించిన డబ్బు ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి యివ్వరు.

డివిజనల్ ఇంజినీర్
(డబ్లింగ్) / పూనా--1

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టు

ప్రభుత్వమువారు లైసెన్సు ప్రకారము టెలిఫోను డైరెక్టరీ తెలుగులో ముద్రించుటకై డిస్ట్రిక్టు మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్, వారికి, పీల్డు టెండర్లు తేది 2-4-70 వరకు కోరబడు చున్నవి. టెండరు ఫారము మరియు టెండరు షరతులు మరియు నిబంధనలుగల లైసెన్సు కాపీ పై ఆఫీసునుండి రొక్కముగా లేక మనియార్డరుద్వారా సెట్టు ఒకటికి రు. 2/- తిరుగు జవాబారు చెల్లించి, ఆర్డరునుపై పొందవచ్చును.

డిస్ట్రిక్ట్ మేనేజరు టెలిఫోన్స్ హైదరాబాద్.
davp-711(119)/69.

తణుకు గ్రామ పంచాయితీ

ప్రకటన

Rc నం 178/70

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా తణుకు గ్రామపంచాయితీ వారియొక్క రోజువారీ పన్నులు వారపు సంత మార్కెట్లలోను, కార్టు స్టాండులోను మరియు కబేళాలయందు ఫీజులు వసూలుచేసుకొను హక్కుకు మా మార్కెట్ లోను కార్టులు స్టాండులోను పేడ తుక్కు ప్రోగు చేసుకుని వెళ్ళు హక్కుకు 1970-71 సం. నకు సరకు పంచాయితీ స్పెషలాఫీసరువారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని పంచాయితీ కార్యాలయమువద్ద ది. 17-3-1970 తేది మంగళవారం ఉదయం 11-00 గం. ల నుండి బహిరంగముగా వేలం వేయబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళల వేళలలో పంచాయితీ కార్యాలయమునందు తెలుసుకొన వచ్చును. వివరములు :

1. రోజువారీ మార్కెట్‌లో ఫీజులు వసూలు చేసుకును హక్కుకు ధరావతు రు. 200
2. వారపు సంత మార్కెట్‌లో ఫీజులు వసూలు చేసుకొను హక్కుకు ధరావతు రు. 200
3. కార్టుస్టాండులో ఫీజులు వసూలు చేసుకొనుహక్కుకు ధరావతు రు. 100
4. కబేళాలలో ఫీజులు వసూలుచేసుకొను హక్కుకు ధరావతు రు. 50
5. మార్కెట్‌లోను కార్టు స్టాండులోను పేడ తుక్కు ప్రోగు చేసుకొనుటకు ధరావతు రు. 25

(సం) జి. వెంకటనారాయణ,
స్పెషల్ ఆఫీసర్.
తణుకు, తేది 28-2-70.

కాంగ్రెస్ ఎన్నికలతో ఇతరులతో కాంగ్రెస్ పొత్తు ఉండదు

సాదిక్ అలీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 8 : రాజ్యసభకు జరగనున్న ఉప ఎన్నికలలో ఇతర ప్రతిపక్షాలతో పొత్తు పెట్టుకోవాలని సంస్థాగత కాంగ్రెస్ అనుకోవడంలేదని, పార్టీ అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నిన్న ఇక్కడ తెలిపారు.

బుధవారంనాడు జరిగిన పార్లమెంటరీ బోర్డు సమావేశంలో, ఇతర పార్టీలతో పొత్తు విషయం, కొన్ని పత్రికలలో వార్తలు వచ్చినట్లుగా ప్రస్తావనకు రాలేదని, ఆయన స్పష్టం చేశారు.

అత్యధిక స్థానాలకు పార్టీ తన స్వంతబలంపైనే ఆధారపడి పోటీ చేయగలదని, అయితే స్వల్పమాత్రపు తేడాలున్న స్థానాల విషయంలో ఇతర పార్టీలతో సర్దుబాటుకు తన పార్టీ సిద్ధమేనని ఆయన వివరించారు.

సంస్థాగత కాంగ్రెస్ నిగులు వోట్లను ఇతర పక్షాల వాటిలో సర్దుబాటు చేయడానికి రాష్ట్రాలలోని పార్టీ నాయకులకు నిర్ణయాధికారం ఇవ్వబడిందని, ఆయన తెలిపారు.

నిర్దిష్ట కార్యాచరణ కార్యక్రమాన్ని ఖరారు చేయడానికి పార్టీ కార్యవర్గం ఈ నెలలో సమావేశం కానున్నది.

చీలికకు ముందు కాంగ్రెస్ ఆమోదించబడి, అహ్మదాబాద్ సభలో పేర్కొనబడిన ఆర్థిక తీర్మానాలను దృష్టిలో పెట్టుకుని ఎ. ఐ. సి. సి. ఒక ముసాయిదాను రూపొందిస్తున్నది.

ఈ కార్యక్రమాన్ని దేశానికి అందజేసి, వ్యవసాయం, పరిశ్రమల విషయంలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ వైఖరిని వివరించడం జరుగుతుందని, పార్టీ సీనియర్ నాయకులొకరు తెలియజేశారు.

ఇతర ప్రతిపక్షాలతో కలిసి సమిష్టి కార్యాచరణకు ఒక ప్రాతిపదికగా కూడా ఇది ఉపకరిస్తుందని ఆయన అన్నారు.

పార్టీ పార్లమెంటరీ నాయకులు, ఇతర పార్టీల పార్లమెంటరీ నాయకులలో ప్రాథమిక చర్చలు త్వరలో జరిగాయని ఆయన చెప్పారు.

:o:

తెలుగు సాహిత్యంలో దేశికవిత

హైదరాబాద్, మార్చి 8 : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారి పథకాన్వయనంగా 1968-69 లో తెలుగు సాహిత్యంలో దేశి కవిత అన్న అంశంపై ప్రకటించిన రెండు వేల రూపాయల బహుమతిని సూరు రాష్ట్రంలోని కోలారుజిల్లా చింతామణి ఎం.ఎస్.జి. కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీ ఆర్.వి.ఎస్.సుందరం వ్రాతప్రతికి లభించినట్లు కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రకటిస్తున్నారు.

మచిలీపట్నం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1970-71 సం. నకు అచ్చు పని స్టేషనరీ, బైండింగ్, కన్సర్వెన్సీ సామానులు సిరాలు, పబ్లిక్‌వర్క్సు, వాటరు వర్క్సులకు కావలసిన సామానులు వగైరా సరఫరా చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు ది. 25-3-70వ తేది సాయంత్రం 3-00 గంటలకు మున్సిపల్ సెక్రెటరీ గారిచేగాని వారిచే అధికారము పొందబడిన వారిచేగాని అందుకొని ఆ దినమునే సాయంకాలము 3-30 గంటలకు ఆ సమయమున హాజరులో ఉన్న టెండరుదారుల ఎదుట తెరువబడును. టెండరుషరతులు, తగు తపాలా బిళ్లలు అంటించిన కవరు పంపి మున్సిపల్ ఖజానాలో రు. 0-25 పైసలు చెల్లించి వ్రాతపూర్వకముగా అడిగి పొందవచ్చును.

(సం.) ఎన్. మంగాచార్యులు,
కార్యదర్శి
మచిలీపట్నం తేది 3-3-70.

హిందూపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద కవరచేసిన వాటిని సరఫరా చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 12-3-1970 తేది సా. 4-30 గంటలకు హిందూపురం మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ శక్రటరి గారిచే లేదా వారి ప్రతినిధులచే గాని అందుకోబడును. దాఖలైన టెండర్లు అదే దినము అప్పట్లో హాజరైయున్న టెండర్ల యెదట సా. 5 గం. కు తెరువబడును.

టెండరు షెడ్యూళ్లు మునిసిపల్ హెల్త్ ఆఫీసులో ఆఫీసు పని దినములలో 3-3-70 నుండి 12-3-70 వరకు సెట్టు ఒకటికి రూ. 2-04 చెల్లించి పొందవచ్చును. నిర్ణయింపబడిన టెండరు డిపాజిట్టు చెల్లించి, టెండరు చేయవలయును.

క్ర.నం.	సప్లయి వివరములు	డిపాజిట్టు
1.	స్వచ్ఛమైన కొబ్బరినూనె	రు. 50/-
2.	సబ్బులు. నిరాల లేక 501 (Tata Washing Soap)	రు. 25/-
B.	పనివారలకు పాదరక్షలు	రు. 25/-

(సం) టి. ఎల్. నరసింహం
సెక్రటరి.

ప్రాచ్య ప్రాంతీయ విద్యాకేంద్ర స్థాపన

కేంద్ర విద్యామంత్రి వి. కె. ఆర్. వి. రావుచే భువనేశ్వర్‌లో ప్రారంభోత్సవం

భువనేశ్వర్, మార్చి 8 : దేశ వ్యాప్తంగా త్రిభాషా సూత్రాన్ని అమలుచేసేటందుకు ప్రభుత్వం సంకల్పించిన విద్యాకేంద్రంలో మొదటిదైన ప్రాచ్యప్రాంతీయ విద్యా కేంద్రానికి నిన్న నిక్కడ కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి. రావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ విద్యాకేంద్రం టీచర్లకు మూడు ప్రాంతీయ భాషలలో విద్యగరపుతుంది. ఒరియా, అస్సామీ, బెంగాలీ భాషలలో యీ కేంద్రం విద్యగరపుతుంది. మరోమూడు యిట్టి కేంద్రాలను పూనా, పాటియాలా, మైసూర్‌లలో స్థాపించుతారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఈ విద్యాపనితి దేశంలో భాషలను సమన్వయంచేసి సమైక్యత స్థాపించటానికి తోడ్పడుతుంది అన్నారు.

భాషాపరిశోధనాగారాల ఏర్పాటుకు పార్టీ నివారు సహాయం చేస్తామన్నారని కూడా మంత్రి చెప్పారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ అధ్యక్షత వహించారు.

:o:

అజయ్ ముఖర్జీ రాజీనామా ?

అన్ని విషయాలు నేడు తేలే సూచన : పరిస్థితిపై 7 గం॥ పాటు బంగ్లాకాంగ్రెస్ చర్చ

కలకత్తా, మార్చి 8 : పశ్చిమ బెంగాల్‌లో రాజకీయపరిస్థితిపై నిన్న ఏడు గంటల సేపు తీవ్రంగా చర్చలు జరిపిన అనంతరం బంగ్లా కాంగ్రెసు కార్యవర్గం నేడు ఉదయం తొమ్మిది గంటలకు సమావేశం వాయిదా పడింది.

సమావేశం అవంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌కుమార్ ధారా విలేకరులతో ప్రసంగిస్తూ ప్రస్తుతం పరిస్థితి అంతా కల్లోలంగా ఉన్నప్పటికీ, నా మిటుకు నాకు ఆశాకిరణం కనిపిస్తున్నది. నేను ఆశావాదిని కాని నిరాశావాదిని కాదు అని చెప్పారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేయబోవుచారా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ ధారా సమాధానం చెబుతూ అంతా నేడు తెలుస్తుంది అని అన్నారు.

మార్చి 11 వ తేదీన జరిగే ఫ్రంట్ సమావేశంలో పాల్గొనటం, బంగ్లా కాంగ్రెసుకు చెందిన గొప్పగొప్ప మంత్రులు (శ్రీ ధారాతో సహా) సమర్పించిన రాజీనామా పత్రాలపై నిర్ణయం, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ జరుపుతున్న ఫ్రంటు వ్యతిరేక చర్యల దృష్ట్యా బంగ్లా కాంగ్రెసు గైకొనవలసిన చర్యలపై నిన్న తమ పార్టీ కార్యవర్గం చర్చలు జరిపిందని శ్రీ ధారా వివరించారు.

పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ ప్రసంగించిన అనంతరం కార్యవర్గం ఒక ముసాయిదా తీర్మానాన్ని తయారు చేసిందనీ, దానిని నేటి సమావేశంలో ఆమోదిస్తారనీ కూడా ఆయన వివరించారు.

నిన్నటి సమావేశంలో 33 మందిశాసనసభ్యులలో 24 మందితోపాటు 75 మందినభ్యులు, జిల్లా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొనారు. చర్చలో 30 మంది సభ్యులు పాల్గొన్నారు.

కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జ్యోతి బసుతో నిన్న శ్రీ ధారా జరిపిన చర్చల గురించి ఒక విలేకరి ఆయనను ప్రశ్నించగా తాము శ్రీ జ్యోతిబసుతో వ్యవసాయ, పారిశ్రామిక సమస్యలను గురించి మాత్రమే చర్చించినట్లు శ్రీ ధారా సమాధానం చెప్పారు.

ఇటీవల బసిర్‌హాట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో మార్క్సిస్టుపార్టీ బంగ్లా కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసినందుకు నిరసన తెలుపుతూ కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించింది.

:o:

ఐ.టి.ఐ. విద్యార్థుల నిరాహార దీక్ష

విజయవాడలో సోమవారం ప్రారంభం

విజయవాడ, మార్చి 8 : తమ కోర్కెలను సాధించుటకై విజయవాడలోని ఐ. టి. ఐ. విద్యార్థులు సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు జరుపనున్నట్లు ఆంధ్ర ప్రాంత ఐ. టి. ఐ. విద్యార్థుల ఆర్గనైజింగ్ కార్యదర్శి, విజయవాడ ఐ. టి. ఐ. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ ఎ. వివేకానంద తెలియచేస్తున్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని ఏడుమూడు ఐ. టి. ఐలలో సుమారు దాదాపు పాతికవేల విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, తెనాలి, నెల్లూరు, చిత్తూరు, రోజారపం, అనంతపురం, నిజామాబాద్, శ్రీకాకుళంలో యీ నిరసన సమ్మె సాగుతున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

నామా లేఖ వ్రాశారు.

ఈ సమావేశానికి బంగ్లాకాంగ్రెస్ శాసన సభాపక్షం సభ్యులు కూడా హాజరయారు.

మార్క్సిస్టు పార్టీతోకూడిన ఐక్య సంఘటన వాంఛనీయమైన రీతిలో పశ్చిమ బెంగాల్ ప్రజలకు సేవచేయడంలో విఫలమైనదని ఈ సభ అభిప్రాయ పడింది.

మార్క్సిస్టుపార్టీ ఫాసిస్టు కార్యకలాపాల వల్ల, మధ్యంతరవిన్నికలసమయంలో వోటర్ల ముందు వాగ్దానం చేసిన 32 అంశాల కార్యక్రమం అమలు జరుగ లేదని తెలిపింది.

ఈ ఐక్య సంఘటనను విచ్ఛిన్నం చేయాలనే మార్క్సిస్టు పార్టీ కృత నిశ్చయంలో వున్నందున ఈ ఐక్య సంఘటనవల్ల సాధించే దేమీలేదని బంగ్లా కాంగ్రెస్ అభిప్రాయ పడినటు తీర్మానం పేర్కొన్నది.

కొన్ని రంగాలలో కళ్ళకు కట్టేటట్టు కొన్ని విజయాలు సాధించబడినా, రాష్ట్రంలో నిరుద్యోగులసంఖ్య పెరిగింది.

ఐక్య సంఘటనపరిపాలనాకాలంలో రాష్ట్ర మంతటా కల్లోల పరిస్థితులు ఏర్పడినవి. రాష్ట్రపరిపాలనా యంత్రాంగం దయనీయం చర్యలు, అమానుష చర్యలు చూస్తూ పూరుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి వంటి ఉన్నత హోదాగలవ్యక్తి ప్రసంగించే బహిరంగ సభలలోకూడా అల్లర్లు జరగక మానడం లేదు.

"హత్యల సంఖ్య పెరిగింది. మార్క్సిస్టు కార్యకర్తల చేతిలో పెక్కుమంది మహిళలు తమ మానమర్యాదలుకోల్పోయారు. దోపిడీలు, గృహదహనాలు, రవుడీయిజం నిత్యకృత్యాలయ్యాయి.

నిజానికి కలకత్తాపట్టణంతోసహా రాష్ట్రం

మిగతా 8వ కాలంలో

విజయవాడ స్టేట్ బ్యాంకు ఉద్యోగులపై కేసులు

—పోలీసు అధికారి వివరణ

విజయవాడ, మార్చి 8 : విజయవాడ పాత టౌన్‌లోని స్టేట్ బ్యాంకుకు చెందిన 8 మంది ఉద్యోగులపై మొన్న అరెస్టుచేసి, వారిని నిన్న జామీనుపై విడుదల చేసినట్లు పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి.వి. నరసింహమూర్తి తెలియజేశారు.

గత 2, 3 రోజులుగా విదేశీయులైన ఉద్యోగులను పనులలోనికి వెళ్లకుండా నమ్మెచేస్తున్న ఉద్యోగులు ఆటకాయిస్తున్నారని తమకు రిపోర్టులు వచ్చాయనీ, యీ సందర్భంగా ఉద్యోగంపై రెండు నిర్దిష్ట కేసులు వచ్చాయనీ ఇవి దర్యాప్తులో ఉన్నాయనీ ఆయన పేర్కొన్నారు.

బ్యాంకు ఏజెంటు శ్రీ ఎ. వి. రావు, జిల్లా సూపరింటెండెంట్ శ్రీ కె. వి. టి. పాత్రో మొన్న ఉదయం సుమారు 10 గంటలకు ఖజానా గది నుంచి సొమ్ము తీసికొన్న తర్వాత, వారిని ఆ గది నుంచి బయటకు రాకుండా శ్రీ పి. వి. ఎన్. ఆర్. మూర్తి, మరో ఏడుగురు బ్యాంకు ఉద్యోగులు అడ్డగించారనీ, పోలీసుల జోక్యంతో అధికారులు బయటకి రాగలిగారనీ తెలిపారు. కాని మరల కొద్ది నిమిషాలలోనే సమ్మె ఉద్యోగుల ఏజెంటు గదిలోకి ప్రవేశించి, మొరటుగా వ్యవహరించారనీ, ఏజెంటును, శ్రీ పాత్రోను నిందించారనీ, వారి ప్రాణాలను తీసివేస్తామని బెదిరించారనీ, పైగా రాళ్ళు, పేపర్ వెయిట్లు మొదలైన వాటిని అధికారుల పైన, విదేశీయులైన ఉద్యోగులపైనా విసిరారనీ, ఇందువల్ల ఒక సీలింగ్‌ఫాన్, గాజు తలుపులు పాడయ్యాయనీ, డ్యూటీలో ఉన్న ఒక పోలీస్ గాయపడ్డాడనీ కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ మూర్తిని, మరో ఏడుగురు బ్యాంకు ఉద్యోగులను అరెస్టు చేశారు. ఏజెంటు యిచ్చిన ఫిర్యాదుపై యీ ఉద్యోగులపై క్రిమినల్ స్మృతి 143, 147, 124, 341, 342, 353, 426, 225 సెక్షన్ల క్రింద 16వ బ్యాంకింగ్ నిబంధన క్రింద పై ఉద్యోగులపై ఒక కేసు నమోదు అయినదనీ, యిది దర్యాప్తులో ఉన్నదనీ ఆయన తెలిపారు. లంచాలు అయిన ఉద్యోగులు మొన్న జామీనుపై విడుదల కావడానికి సమ్మతించకుండా, జుడీషియల్ కస్టడీలో రిమాండ్‌కు పంపుచేయాలనీ, కాని తమంతట తామే నిన్న తమను జామీనుపై విడుదల చేయవలసిందని కోరగా, అందుకు పోలీసులు అంగీకరించి, వారిని విడుదల చేశారని ఆయన వివరించారు.

తెనస్యా, పోలీసు అధికారులు ఉద్యోగులను కలిసికొని దవుర్జన్య చర్యలకు దిగకుండా, పరిపాలనా యంత్రాంగం ద్వారానో కోర్టులోనో తమ కోర్కెలను తీర్చుకోవలసిందని కోరారు.

విజయవాడలోని మూడు స్టేట్‌బ్యాంకు బ్రాంచీలలోను విన్న పరిస్థితి మెరుగైందనీ, సాతటౌన్‌లోని బ్రాంచీలో కనీసం 30 మంది నిరోధ ఉద్యోగులు వెళ్లి పని చేశారనీ ఆయన పేర్కొన్నారు.

పరిస్థితిని సమీక్షించ డి. ఎస్. పి. శ్రీ పి. వి. నరసింహమూర్తి, ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. నాగయ్య జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

మేఘాలయ శాసన సభకు ఎన్నికలు

మార్చి 20 వ తేదీన

న్యూఢిల్లీ, మార్చి 8 : మేఘాలయ అత్యాల్పక శాసన సభకు యీ నెల 20వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది.

అభ్యర్థులు నామినేషన్లు వేయవలసిన కడపటి తేదీ మార్చి 12 ఉపసంహరణకు 16 వరకు గడువు ఉంది.

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

1 వ పేజీ తరువాయి

సభ్యత్వంనుంచి తొలగించాలని తీర్మానించారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులందరినీ తొలగించడానికి తాత్కాలిక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి అధికారం ఇచ్చింది.

శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి స్థానంలో కొత్త అధ్యక్షుని ఎన్నిక నవలసిందిగా నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘం సభ్యులను కార్యవర్గం ఆదేశించింది. కర్నూలు, అనంతపురం జిల్లాల, జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షుల ఎన్నిక జరుపవలసిందిగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను కోరింది. కర్నూలు జిల్లా కాంగ్రెసుకు ఎన్నికలు గత సంవత్సరంగా జరుగలేదు.

మెదక్, వరంగల్లు జిల్లాలు హైదరాబాద్ నగరానికి అడ్‌హాక్ సంఘాల ఏర్పాటుకు తాత్కాలిక అధ్యక్షునికి అధికారం ఇచ్చింది.

ఏప్రిల్ మూడు, నాలుగు వారాలలో కడప, మెదక్, అనంతపురం జిల్లాలలో రాజకీయ మహాసభలు జరుపుతారు. రాష్ట్రానికి 10 లక్షల మందిని సభ్యత్వంగా చేర్చాలన్నది లక్ష్యంగా కార్యవర్గం నిర్ణయించింది. జూన్ 10 నాటికి సభ్యత్వాలు చేర్చడం పూర్తి చేస్తారు.

ఈసారి అన్ని కాంగ్రెస్ సంఘాలకు ఎన్నికలు పార్టీ నియమావళి ప్రకారము జరుగుతాయని కార్యవర్గం స్పష్టం చేసింది.

న్యూఢిల్లీ, మార్చి 8 : విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌తో ఇజ్రేలి విదేశాంగ శాఖ డిప్యూటీ డైరెక్టరు మోషె బిటాన్ చర్చలు జరిపారు. పశ్చిమాసియా పరిస్థితిపై ఇజ్రేలు వైఖరిని శ్రీ బిటాన్ వివరించారు. శ్రీ బిటాన్ ఆసియా దేశాల పర్యటనలో వున్నారు.

ప్రత్యేక తెలంగాణాకు జనసంఘం వ్యతిరేకత

—వాజ్‌పాయ్ స్పష్టీకరణ

అహ్మదాబాద్ మార్చి 8 :

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు తమపార్టీ వ్యతిరేకమని జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రకటించారు

నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు :

"తెలంగాణా సమస్య ఆర్థికమైనది. అందుచేత దీని పరిష్కారం ఆర్థిక పరమైనదే కాని రాజకీయమైనదికాదు. ఆంధ్రప్రదేశ్ అవతరించిన దాదిగా భాషా రాష్ట్రాలు ఏర్పాటు పట్ల గల రాజకీయ సమస్యలు పరిష్కారం కాలేదని స్పష్టమైంది.

ఇప్పుడున్న రాష్ట్రాలను ఇంకా విభజించడం ప్రారంభిస్తే ప్రత్యేక విదర్భ, ప్రత్యేక సౌరాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లను విభజించాలన్న ప్రతిపాదనలు కూడా ముందుకు వస్తాయి. తుదకు జిల్లాలు కూడా ప్రత్యేక ప్రతిపత్తి కావాలని కోరే పరిస్థితి వస్తుంది.

పార్లమెంటు ప్రస్తుత బడ్జెట్ సమావేశంలోనే ఇందిరా గాంధి ప్రభుత్వం పతనం కావడానికి మా పార్టీ యుద్ధశక్తి కృషి చేస్తుంది. రాష్ట్రపతి ప్రసంగానికి తమ పార్టీ సవరణ చేర్చినప్పుడు ప్రతిపక్ష సభ్యులంతా లోక్ సభలో వుండివుంటే ప్రభుత్వం వోడిపోయి వుండేది.

ప్రజల ప్రయోజనాలకు దెబ్బతగిలే ఏ సమస్యపైనైనా వోటింగు జరిగితే ఈ బడ్జెట్ సమావేశం లోనే ఎప్పుడో ఒకప్పుడు ప్రభుత్వం పడిపోయే అవకాశాలు లేకపోలేదు. అలాంటి పరిస్థితివస్తే శ్రీమతి గాంధి మధ్యంతర ఎన్నికలు కోరవచ్చు. కాని తాము ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశమివ్వాలని జాతీయ పార్టీలు రాష్ట్రపతిని కోరారి. ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని పక్షంలో మాత్రమే మధ్యంతర ఎన్నికలకు అనుమతించాలి.

జనసంఘ్ కార్యవర్గ సమావేశం

జనసంఘం కేంద్ర కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై కేరళ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తదితర ప్రాంతాలలో మార్క్సిస్టుల, నక్సలైట్ల కార్యకలాపాల గురించి చర్చించింది.

కేరళ జనసంఘ కార్యదర్శి శ్రీ పి. పరమేశ్వరన్ తమ రాష్ట్రంలో మార్క్సిస్

విడిగా కార్యాచరణతో ప్రభుత్వ గుమాస్తాల సంఘం నిర్ణయం

శ్రీ ఎ. రాములు వైఖరికి విరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8 : ఆంధ్ర ఎన్.జి.ఓ. సంఘం అధ్యక్షులు, సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనరు అయిన శ్రీ ఎ. రాములు, సంయుక్త కార్యాచరణ సంఘంలో ఒక సభ్యసంఘంగా చేరవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గుమాస్తాల (క్లర్క్స్) సంఘాన్ని ఆహ్వానించలేదు. అదేవిధంగా గుమాస్తాల సంఘాన్ని గుర్తించవద్దని కూడా ఆయన ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశారు. అందుచేత మార్చి 10 న ఒకరోజు లాంచన సమ్మెకు పిలుపు నిచ్చిన సంయుక్త కార్యాచరణ సంఘంలో గుమాస్తాల సంఘానికి సభ్యత్వంలేదు.

ఉమ్మడి కోర్కెల సాధనకు అన్ని సర్వీసు సంఘాలు సమైక్యంగా వుండాలని గుమాస్తాల సంఘం భావించింది. సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనరు ఇంకా అనేక సర్వీసు సంఘాలను కూడా ఆహ్వానించలేదు. అందుకని అవసరమైన సమైక్యత సిద్ధించలేదని క్లర్క్స్‌సంఘం విచారం వ్యక్తపరిచింది. రాష్ట్రంలో సుమారు 60 సర్వీసు సంఘాలు వుండగా, చాల కొద్దిమాత్రమే సంయుక్త కార్యాచరణ సంఘంలో ప్రాతినిధ్యం కల్గి వున్నవి. గుమాస్తాల సంఘం రాష్ట్ర ఎన్.జి.ఓ. సంఘం అధ్యక్షుడు గుర్తించక పోవటంద్వారా, గుమాస్తాలకు ఒక సంఘంగా ఏర్పడే ప్రాథమిక హక్కునే ఆయన నవాలు చేసినట్లయింది. కాబట్టి 10వ తేదీ లాంచన ప్రాయమైనమ్మెలో పాల్గొనకుండా వుండటంద్వారా గుమాస్తాలకు తమ సంఘం ఉనికిని బుజువు చేసుకొనే సమయం వచ్చింది. అందుకని రాష్ట్ర ఎన్.జి.ఓ. సంఘం లాంచన సమ్మె పిలుపును విరోధించలేసిందిగా రాష్ట్రంలోని అందరు ఎల్. డి. సీలకు—యు.డి. సీలకు విజ్ఞప్తి చేయబడుతున్నది.

అదేవిధంగా తమ సంఘం పట్టుచూపిన నిరసనను తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేయబడింది. గుమాస్తాల సంఘం త్వరలో యితర సర్వీసు సంఘాలతో సంప్రతించి ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం చేపట్టగలదు. రాష్ట్రసర్వీసుఆఫీసర్స్ అసోసియేషన్, యూనియన్‌ల సమ్యా(కాన్‌ఫెడరేషన్)బకటి ఏర్పరిచే ప్రతిపాదన కూడా వున్నది.

ఈ సమాహ్యాలో చేరవలసిందిగా రాష్ట్రంలో అన్ని సర్వీసు ఆసోసియేషన్‌లను యూనియన్‌లను ఆహ్వానించటం జరుగుతుంది.

అన్ని సర్వీసు సంఘాలకుగల ఉమ్మడి కోర్కెల సాధనకు ఒక ఆచరణాత్మక కార్యక్రమం రూపొందించబడింది.

శ్రీ ఎంతులపాటి ఎలారామచంద్రదేవరప్రసాదమూర్తి గారి (ఎం.ఎల్.సి.) అర్ధశతాబ్ది ఉత్సవం నారాయణపురంలో జరిగింది. ఆ సందర్భంలో తీసిన ఈ చిత్రంలో వేదికపై వున్నవారు నరునగా శ్రీయుతులు. మంత్రి లోట రామస్వామి, రుద్రరాజు రామలింగరాజు, మూర్తిరాజు, మూర్తిరాజు సతీమణి వున్నారు

భాషాసంయుక్తరాష్ట్ర విభజన పెద్ద తప్పు

రాజాజీ ప్రకటన: ప్రజలలో తిరిగి ఏకీభావం లేకుండా కృషి జరిగాలని సూచన

మద్రాసు, మార్చి 8 : భాష ప్రాతిపదికగా రాష్ట్రాలను విభజించటమే స్వరాజ్యంవచ్చిన తరువాత చేసిన అతిపెద్ద తప్పు అనిస్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి పేర్కొన్నారు.

స్వరాజ్య తాజా సంచికలో ఆయన ఒక వ్యాసం వ్రాస్తూ యీ తప్పు వలన భారత ప్రజల కోర్కెలు నెరవేరటమే ప్రమాదం ఏర్పడిందని రాజాజీ అన్నారు.

భారతదేశం అనాది నుండి వివిధ మతాలు, ఆచారాలు, జీవన సూత్రాలు కలిసి మెలిసి ఉన్న దేశం. భాష ప్రయుక్త రాష్ట్ర విభజన వలన యీ కలిసి మెలిసి వుండే భావం పోయి, స్వలాభపరులైన రాజకీయ వర్గాలు ఏర్పడే ప్రమాదం కలిగింది. భాష ప్రాతిపదికగా విభజన జరుగగానే కొత్తగా బయలుదేరింది. ఈ వివాదాలను, విభేదాలను అధికార వ్యామోహితులు పూర్తిగా వినియోగించుకున్నారు అని ఆయన అన్నారు.

భారతదేశాన్ని భాష ప్రయుక్తంగా విభజించాలన్న ప్రభుత్వ తప్పిదం వలన భారత దేశంలో ఏకత్వభావం నశించి పోయింది. పరిష్కరించ వలసిన వివాదాలు యింకా ఎన్నో ఉన్నాయి. పరిష్కరించబడిన వివాదాలు తిరిగి తల ఎత్తుతున్నాయి. వీటివలన ఎంతో ఇబ్బంది కలుగుతోంది. ప్రతి దానికి ప్రత్యక్షచర్య గైకొనాలన్న భావం యిప్పుడు డోలో విస్తృతంగా ఏర్పడి ఉన్నది. అని రాజాజీ పేర్కొన్నారు.

భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనను యిప్పుడు తొలగించ లేమని రాజాజీ పేర్కొంటూ యీ పోరాటు దోరణిని తొలగించటానికి కొన్ని చర్యలు సూచించారు. ఉదాహరణకు పొరుగు రాష్ట్రాల మధ్య కొన్ని భాగాలను విలీనం చేయాలని, వివిధ రాష్ట్ర ప్రజల మధ్య తిరిగి ఏకీభావం సమాజంగానే కలిగేటట్లుగా జాగ్రత్తగా ఒక ప్రణాళిక రూపొందించాలనీ, యురుగు పొరుగు రాష్ట్రాల అధికారులను ఒకే వర్గంగా రూపొందించాలని రాజాజీ సూచించారు.

రాష్ట్రాలకు యిత్తోధికంగా స్వేచ్ఛ ఇవ్వాలనీ, రాష్ట్ర ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం ఏర్పడాలనీ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేసిన సూచనను ఆయన ప్రస్తావించి యీ సూచనను అమలు జరిపితే కేంద్రం పూర్తిగా నిర్వీర్యమై పోతుందని యిటువంటి పరిణామాన్ని కమ్యూనిస్టులు మాత్రమే హర్షించ గలరని రాజాజీ పేర్కొన్నారు.

అనైక్యతాభావం యిలాగే పెరిగి పోతూ వుంటే కేంద్రం బలహీనపడి, అత్యారాదేశంలో నుండి, బయట నుండి శత్రువు క్రమాధం ఏర్పడుతుందని అని ఆయన హెచ్చరించారు.

---:o:---

ఎం. పి. ప్రభుత్వ పక్షం సంక్షోభం పరిష్కార ప్రధానికి సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 8 : మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్. సింగ్ సహా, రాష్ట్రంలోని అసమ్మతివర్గీయులైన 36మంది శాసన సభ్యులు మొన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని, "పార్టీ పరిస్థితి కి దారితీసే విధంగా ఏర్పడిన సంక్షోభాన్ని అధిగమించగలిగా పని తెలియజేశారు.

మంత్రివర్గంలో సర్దుబాటు విషయంలో ప్రధాని జోక్యం, మధ్యవర్తిత్వం పట్ల కాంగ్రెస్ శాసన సభ్యుల్లో చాలామంది అసంతృప్తులుగా వున్నారని తమ అంచనా అని కూడా తాము ప్రధానికి తెలిపినట్లు శ్రీ జి. ఎన్. సింగ్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

శ్రీ జి. ఎన్. సింగ్ ఒక ప్రకటనచేస్తూ, రాష్ట్రంలో పరిపాలన రోజు రోజుకు దిగజారిల్లి పోతున్నదని, శ్రీ ఎస్. సి. శుక్లా నాయకత్వంగల 40 మంది సభ్యుల మంత్రివర్గం వల్ల కాంగ్రెస్ ప్రతిష్ట కూడా అంధకారమయమై పోతున్నదని ప్రధానికి తెలియజెప్పినట్లు తెలియజేశారు.

ప్రస్తుత బలానికి లోబడేమంత్రివర్గంలో సర్దుబాట్లు జరగాలని, మంత్రివర్గ విస్తరణ కొత్త కాంగ్రెస్‌కు విఘాతం కలిగించ గలదని ప్రధానికి తెలిపినట్లు శ్రీ సింగ్ పేర్కొన్నారు.

---:o:---

బెంగాల్ లో కూడా మినీ ఫ్రంట్ ?

కలకత్తా, మార్చి 8 : మార్క్సిస్టు పార్టీ కార్యకలాపాల విషయంలో విడిగా వ్యవహరించ వలదని, తమతో సంప్రదించి వ్యవహరించ వలసిందని, పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటనలోని నాలుగుపార్టీల ప్రతినిధులు నిన్న బంగ్లా కాంగ్రెస్‌ను కోరారు.

ఐక్య సంఘటన తదుపరి సమావేశానికి పోలరై, గడచిన రెండు ఉప ఎన్నికల్లోను మార్క్సిస్టు పార్టీ పాత్రను చర్చించవలసిందని, కమ్యూనిస్టు, పార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, పి. ఎస్. పి., సోషలిస్టు ఐక్యతా కేంద్రంల ప్రతినిధులు బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీని విజ్ఞప్తి చేశారు. వారు నిన్న శ్రీ ముఖర్జీతో సమావేశమైనారు.

మొన్నటి చర్చలకు బంగ్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌ధరా కూడా హాజరైనారు.

ముఖ్యమంత్రి ఆ తర్వాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, బంగ్లా కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వాహకవర్గం శనివారంనాడు ఇక్కడ సమావేశమై, ఈ నాలుగు పార్టీలు చేసిన ప్రతిపాదనలను చర్చిస్తుందని తెలిపారు.

తూర్పు గోదావరి జిల్లా పంచాయితీఎన్నికలకార్యక్రమం

జూన్ మొదటి తేదీతో 869 గ్రామాలలో పోలింగ్ పూర్తి: పంచాయితీఅధికారివివరణ

కాకినాడ, మార్చి 8 : తూర్పు గోదావరి జిల్లాలో ఈ క్రింది కార్యక్రమము ప్రకారముగా గ్రామపంచాయితీల ఎన్నికలు నిర్వహింపబడునని జిల్లా పంచాయితీ అధికారి శ్రీ బి. వెంకటాచారి తెలియజేశారు. ఈ ఎన్నికలు ఉదయం 8 గంటల నుంచి 12 వరకు మధ్యాహ్నం మధ్యాహ్నం 2—30 గంటల నుంచి సాయంత్రం 4—30 వరకు ప్రతిరోజు జరుగునని నిర్ణయించి నట్లు తోట సాయంకాలము 6 గంటలకు కౌంటింగు జరిగి వివరించారు. కార్యక్రమము వివరములు :

1. మార్చి 24 వ తేదీన ప్రాథమిక పాఠశాల ప్రచురణ. ఏప్రిల్ 10 వ తేదీన అభ్యర్థుల జాబితా ప్రచురణ. ఏప్రిల్ 21 వ తేదీన స్క్రూటినీ, నీట్సు కేటాయింపు ప్రకటన. మే 4వ తేదీన నామినేషన్ తేదీలు ప్రకటన, మే 12 వ తేదీన నామినేషన్ ఉపసంహరణలు పోటీదారు. మే 13 వ తేదీన పోలింగు, మే 16 వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మరియు నిశ్చయమైన నామినేషన్ పత్రములు ప్రచురణ, పోలింగు కార్యక్రమము మే 24, 26, 28, 30 మరియు జూన్ 1వ తేదీన ఉంటుంది. 869 గ్రామపంచాయితీలో ఎన్నికలు పూర్తి చేస్తారు. మొత్తం 921 గ్రామములకు 52 గ్రామములకు 5 సంవత్సరముల కాలపరిమితి పూర్తి కానందువలన, వాటికి యిదివరకే ఎన్నికలు నిర్వహించి నందువలనను వాటికి యిప్పుడు ఎన్నికలు నిర్వహించుటలేదు.

సభలు-సమావేశాలు

ఆంధ్ర విద్యావిధానం సిండికేట్ సభ్యులు సర్దారయిన శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు (ఎం. ఎల్. సి.) కి 8 వ తేదీ ఉదయం 10—30 గంటలకు ఒంగోలు పురపాలక మందిరంలో వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాసాని వెంకటరత్నం ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుంది. విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పాల్గొంటారు.

• • •

తెలుగు, లాక్షణ్ణ పింఛనుదారుల సంఘం సర్వసభ్య సమావేశం 8 వ తేదీ సాయంకాలం 4 గంటలకు విజయవాడ గాంధీ నగర్‌లోని పి. బి. వి. వి. హాలులో ఉదయ పాటలతో జరుగుతుంది.

మద్రాసు, మార్చి 8 : రాజ్యసభకు రాష్ట్ర ఎన్నికలలో ఒకవేళ కొత్త కాంగ్రెసు నాయకులు శ్రీ పి. సుబ్రహ్మణ్యం పోటీ చేసినట్లయితే ఆయనకు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మద్దతు వుండబోదని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పి. రామమూర్తి చెప్పారు.

కార్యనిర్వాహక వర్గంచే సర్వాధికారాల హస్తగతం

మద్రాసుసభలో మాజీ ప్రధాన న్యాయమూర్తి సుబ్బారావు విమర్శ

మద్రాసు, మార్చి 8 : 22 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం దేశంలో పరిపాలనా కార్యనిర్వాహకవర్గం (ఎగ్జిక్యూటివ్) ఏకైక అధికార వర్గంగా తయారై, శాసననిర్మాణ వ్యవస్థగా (లెజిస్లేచర్) కూడా తయారైందని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు మొన్న ఇక్కడ పేర్కొన్నారు.

లక్ష్మీపురం యువజన సంఘం ఏర్పాటు చేసిన సభలో శ్రీ సుబ్బారావు ప్రసంగిస్తూ, ప్రాథమిక హక్కులవలన ప్రజలకు ఏవిధ లాభం కనపడటం లేదనీ, ఎందుకంటే వాటిని కార్యనిర్వాహకవర్గం ఆదుపుచేస్తున్నదనీ — అన్నారు.

రాజ్యాంగానికి చేసిన 21 సవరణల ఫలితం యిది అని అన్నారు.

పార్లమెంటులో మెజారిటీ వుండటంలో, కార్యనిర్వాహక వర్గం (ఎగ్జిక్యూటివ్), అన్ని రకాల అధికారాలను హస్తగతం చేసుకొన్నది అన్నారు.

ప్రాథమిక హక్కులు భంగం కావటానికి సుప్రీంకోర్టు బాధ్యత కూడా వుందని ఆయన చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో భూమిపై యాజమాన్యపు హక్కు విషయంలోను, పట్టణ ప్రాంతాలలో వ్యాపారం సాగించే హక్కు విషయంలో కూడా జోక్యం చేసుకొనబడిందని అన్నారు.

"స్వేచ్ఛాభారతంలో స్వేచ్ఛలు;; అనే అంశంపై ఆయన మాట్లాడారు.

భారత రాజ్యాంగంలో ప్రజాసమైన హక్కుల పథకం ఏర్పరచబడింది. అయితే ఇది ఏరీతిగా అమలు చేయాలని ఉద్దేశించబడిందో ఆ రీతిలో అమలు చేసివుంటే, మనం ఈపాటికి వాస్తవమైన స్వేచ్ఛాయుత సమాజాన్ని నెలకొల్పుకొని వుండేవారంలన్నారు.

"స్వేచ్ఛాయుత సమాజం;; అంటే, ఆర్థిక సమానత్వం, సాంఘిక న్యాయం వున్న సమాజం అని ఆయన అర్థం చెప్పారు.

రాజ్యాంగంలో సాంఘిక న్యాయం భద్రంగా వుండేట్టు చేసేందుకు కొన్ని హక్కులపై హేతుబద్ధమైన ఆంక్షలు లేకపోలేదనీ, అయితే ఎవరయినా కోర్టుకు వెళ్ళిన పక్షంలో వాటి హేతుబద్ధతను ప్రభుత్వం బుజువు చేయవలసి వూతం వుంటుందనీ అన్నారు.

అన్ని పార్టీలలోను రాజ్యాంగానికి కట్టుబడని వర్గాలు వున్నవనీ, వాటిమూలాన రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య వ్యవస్థ సరిగా సాగటం లేదనీ, నియమబద్ధమైన పార్టీ వ్యవస్థ లేకపోవటం కూడా, ప్రస్తుత శోచనీయ పరిస్థితులకు కారణం అని శ్రీ సుబ్బారావు ఉద్ఘాటించారు.

దేశంలో రెండుశక్తులు ప్రస్తుతంవున్నాయి. ప్రజాస్వామిక శక్తులు,సర్వాధికారదోరణిశక్తులు. (టోటాలిటేరియన్ సర్వీస్). అయితే రెండిటి లక్ష్యం ఒక్కటే— సమ సమాజం. నినాదాలు విడివిపెట్టి ఆచరణద్వారా ప్రజాస్వామిక శక్తులు తమ ఆధిక్యతను నిరూపించుకోగలిగితే, సర్వాధికారదోరణిగల శక్తులు వాటిలో క్రమేపీ సంలీనం కాగలవు అని ఆయన పేర్కొన్నారు.

ఇందిరాగాంధి ప్రభుత్వానికి లోక్‌సభలో మెజారిటీ 'మాసీ' అంచనా

మాస్కో, మార్చి 8 : లోక్‌సభలో ప్రతిపక్షంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై జరిగిన వోటింగు ఫలితాలను బట్టి ప్రభుత్వానికి పెద్ద మెజారిటీ కలదని విదితమైనదని సోవియెట్ వార్తా సంస్థ టాస్ పేర్కొన్నది.

లోక్‌సభలో చర్చ జరిగిన సందర్భంలో భారత ప్రధాని చేపట్టిన ప్రజాస్వామ్య విధానాలను ఆమోదిస్తూ పాలు తీర్మానాలు చేయాలని మితవాద పార్టీలు ప్రయత్నించినదని టాస్ తెలిపింది.

రష్యాలో ప్రముఖ పత్రిక జరూబాలిషిస్‌లో భారత్ పార్లమెంటులో జరిగిన వాగ్యుద్ధాల వార్తలు, వాటిపై వ్యాఖ్యానాలు విపులంగా ప్రచురితమైనవి.

చిక్కుల వలలో చిక్కినవాడు

మీకు అవసరము వచ్చినప్పుడే మోటరు కారిపోవాలా? భలే. చిక్కుల వలలో చిక్కిపోయే రన్నమాట. 'టోనమ్' మోటరు వారికే ఈలాటి చిక్కులలో పడదు. దీనిలో 'థెర్డర్ ప్రూఫెడ్' అమర్చబడింది. ఇది మోటరు పేడెక్కి కారిపోకుండా రక్షిస్తుంది.

బ్లోఅర్‌లు, లేథ్‌లు, ఇంటి పంపులు, నీటి కట్టు పంపులు మొదలగు వానికి సింగిల్-ఫేజ్ 'టోనమ్' మోటరు ఉపయోగించండి. ఈ మోటర్లు 1/4 ఎచ్. పి. నుండి 1 ఎచ్. పి. వరకు స్టీల్ ఫేజ్ రకములు, శేక రకములు స్టార్ట్ రకములు లభిస్తాయి.

వివరాలకు :
టి. టోన్ అండ్ కంపెనీ (ఇండియా) ప్రై. లి.
కోర్ డిస్ట్రిబ్యూటర్లు :
స్వదేశీయర్ లిమిటెడ్

లారెన్స్ అండ్ టూబ్రో లిమిటెడ్
ఎ.ఒ.బాక్స్ 278, బొంబాయి-1
ఎ.ఒ.బాక్స్ 619, కలకత్తా-16
ఎ.ఒ.బాక్స్ 323, న్యూ ఢిల్లీ-1
పోస్ట్ బ్యాగ్ 5247, మదరాస్-3

సింథాల్ మీడియమ్‌ను మీరు వాడి చూచేరా?

అది యితర సబ్బుల కంటె ఎక్కువ లాభ సాటిగా ఉంటుంది. సింథాల్ చాల కాలము వరకు వస్తుంది.

దానిలోగల క్రి-11తో (హెక్సాక్లోరోఫెన్) అది గొప్ప దుర్గంధ నివారిణి సబ్బు అయింది.

ఏస్ టీని త్రాగి ఆనందించండి. జీవితమును అనుభవించండి. దానిలో టీ గుండలలో ఉండే చవుర్యరింపే కమ్మదనమునకు తోడు టీ చిక్కగా కూడ తయారవుతుంది. జాగ్రత్తగా ఎంచిన తేయాకును నైపుణ్యముగా మిశ్రితము చేసి తయారు చేసిన ఏస్ టీ,మీకు సంతృప్తిని కలిగిస్తుంది. టీ గుండలలో ఒకటో రకము దైన ఏస్ టీని త్రాగండి. మీ స్నేహితులకు టీ పార్టీ యివ్వండి.

టాటా-ఫిన్లే టీ
పోర్ట్ సెల్లింగ్ ఏజెంట్లు :
టి టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

కొత్త

ULKA TFA-12 TL

స్టేట్ బ్యాంకు సిబ్బంది సమ్మె

హైదరాబాద్, మార్చి 8 : విజయవాడ కొంతమంది సిబ్బందిపై బ్యాంకు అధికారులు దమనకాండ చేశారన్న ఆరోపణతో స్టేటుబ్యాంకు (హైదరాబాద్) కార్యదర్శి, కోశాధికారి శ్రీ కె. డి. కాండీల్య ఖండించారు. ఆలాంటి ఆరోపణలు నిరాధారమనియనగా పేర్కొన్నారు.

బ్యాంకు ఖజానా నుంచి డబ్బు తీయడాన్ని పరిమితం చేస్తూ, విజయవాడ ఏజెంటు సిబ్బందిదుల మధ్య ఒప్పందం కుదిరిందన్న అంశాన్ని కూడా ఆయన త్రోసిపుచ్చారు.

రేపల్లె స్టేటుబ్యాంకు సిబ్బంది తిరస్కరణ

రేపల్లె, మార్చి 8 : రేపల్లె స్టేటు బ్యాంకు సిబ్బంది ఫిబ్రవరి 25 నుండి సమ్మెను చేస్తున్నారు. ప్రజలకు కాతాదారులకు మిక్కిలి కష్టనష్టములు సంభవించుచున్నవి. బ్యాంకు అధికారులు తోడ్పాటు కలిగించుకొని కాతాదారులకు, వారిపై ఆధారపడిన వారికీ లావాదేవీలలో ఇబ్బందులను తొలగించవలెనని కోరుచున్నారు.

స్టేటు బ్యాంకువారు నిబంధనల ప్రకారం పని చేయుచున్నామని చెప్పుచు పూర్తిగా ఏ ఒక్కరాబడి పోబడి పనులను నిర్వహించక పోయి నిరాకరణ మొనరించుచున్నారు.

(స్వ. వి)

ఆదోనిలో స్టేటు బ్యాంకు సిబ్బంది పని నిలుపుదల

ఆదోని, మార్చి 8 : స్థానిక స్టేటుబ్యాంకు సిబ్బంది సమ్మె చేస్తున్నారు. చెక్కులో కూడా రాయడంలేదు. డబ్బు సంబంధమైన లావాదేవీలు నిలిచిపోయాయి. పరిస్థితి యిలా కొనసాగితే ఆర్థికమైన అస్తవ్యస్తత ఏర్పడుతుందనుకుంటున్నారు. (స్వ. వి)

కాకినాడలో స్టేటు బ్యాంకు సిబ్బంది కార్యక్రమం

కాకినాడ, మార్చి 8 : కాకినాడ, స్టేటు బ్యాంకు సిబ్బందివారు గత 18 వ తేదీనుంచి నిబంధనలమేరకు జరిపేటి కార్యక్రమాన్ని పాటిస్తున్నారు. కొంతవరకు కార్యకలాపాలకు ఆటంకం కలుగుతున్నట్టు తెలుస్తున్నది.

---:o:---

కారు ప్రమాదంలో బాలుని మృతి

కాకినాడ, మార్చి 8 : పిఠాపురం తాలూకా పేటలోనే 11 సంవత్సరాల బాలుడు బి.కె వెడుతూ ఇటీవల కారు ప్రమాదానికి గురయి మృతిచెందాడు. పిఠాపురం పోలీసు స్టేషనువారు కేసు నమోదుచేసి కారును పోలీసు స్టేషనులో ఉంచారు.

సేట్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

శ్రీ రోశయ్య ఖండన

("ఆంధ్రపత్రిక;; ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8 : రెండు వారాలుగా స్టేట్ బ్యాంకుల వివిధ శాఖలలో పనిచేసే సిబ్బంది సమ్మె సాగిస్తూ వుండటం మూలంగా ప్రజలకు అధికంగా అసౌకర్యం కలుగుతున్నదనీ, బ్యాంకుల ఖాతాదార్ల ఇబ్బందులను ఎవరూ పట్టించుకొన్నట్టు కన్పడంలేదనీ, శాసన మండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్యాంకుశాఖ లన్నిటిలోను ఈ సమ్మె రెండు వారాలుగా సాగుతున్నది. కేంద్రం ఇంతవరకు జోక్యం ఎందుకు చేసుకొనలేక ఆశ్చర్యకరంగా వున్నది. స్టేట్ బ్యాంకులలో తరుచు సమ్మెలు జరుగుతాయి. సమ్మె కారణాలేవయినా, మేనేజిమెంటువారు, ఉద్యోగులు కూడా తాము సేవ చేయవలసిన ఖాతాదారుల సంగతి మరచి పోతున్నారు అని శ్రీ రోశయ్య పేర్కొన్నారు.

---:o:---

ఐ. టి. ఐ. విద్యార్థుల సమ్మె

10 కేంద్రాలలో

విజయవాడ, మార్చి 8: ఐ.టి.ఐ. విద్యార్థులకు అప్రెంటిస్ కాలంలో ఇచ్చే భత్యాన్ని 100 రూపాయలకు పెంచాలని, అప్రెంటిస్ కాలం ఆరునెలలు సెక్యూరిటీలో కూడినదిగా వుండాలని డి. ఎం. టి. సి. లకు ఆరునెలల్లోగా ఉద్యోగాలు చూపించాలని కోరుతూ ఐ. టి. ఐ. విద్యార్థులు విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, నెల్లూరు, చిత్తూరు, ద్రోణాచలం, ఆనంతపురం, వెంకటగిరి, శ్రీశైలంలలో నిరవధిక సమ్మె చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ఐ. టి. ఐ. విద్యార్థుల నిర్వాహక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వివేకానంద తెలియజేశారు. విజయవాడ ఐ. టి. ఐ. విద్యార్థుల సంఘం కొత్తగా కోరిన 9 కోర్కెలు సురించి ఉపాధి కల్పన శిక్షణా శాఖ జాయింట్ డైరెక్టర్‌తో తాను చర్చించానని ఆయన ఆరు కోర్కెలను వ్రాత పూర్వకంగా ఆమోదించారని శ్రీ వివేకానంద తెలిపారు.

దేశంలో పెర్పాటు ధోరణులు

భారత ప్రధాన న్యాయమూర్తి ఆందోళన

బెంగుళూరు, మార్చి 8 : దేశంలో పెరిగి పోతున్న పెర్పాటు దోరణుల పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదయతుల్లా నేడు తీవ్రమైన ఆందోళనవ్యక్తం చేస్తూ యీ పెర్పాటుదోరణులను అరికట్టటానికి వెంటనే చర్యలు గైకొనాలని కోరారు.

బెంగుళూరు విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవంలో స్నాతకోపన్యాసం యిస్తూ స్నాతకత్వం వచ్చిన కొత్తలో దేశంలో ప్రతి వారికీ సమాన అవకాశాలు గల ఉత్తమ సమాజ నిర్మాణదీక్ష వూనారనీ, అయితే యీ నాడు దేశంలో పెర్పాటు శక్తులు, దోరణులు పెరిగి పోతున్నాయనీ న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా పేర్కొన్నారు.

ఈ నాడు దేశంలో విచ్ఛిన్న దోరణులు పెరిగిపోయి సమైక్యతకే ముప్పుకలుగుతున్నది. రాజకీయ రంగంలో విభేదాలు అతి తగ్గుస్థాయికి వెళ్ళిపోయి యిని యింకా తీవ్రతరమయ్యే సూచనలు కనబడుతున్నాయి. ఇవి తగ్గకపోతే భారతదేశం మొత్తంమీద దెబ్బతింటుంది అని ఆయన హెచ్చరించారు.

---:o:---

పలిస్టు సమెక్షితా సర్చలు: 9 న ప్రారంభం

జ్యూరిక్, మార్చి 8 : పి. ఎస్. పి., ఎస్. ఎస్. పి. పార్టీలమధ్య 'సోషలిస్ట్ సమైక్యత' చర్చలు మార్చి 9 వ ప్రారంభం కాగలవని, పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేం బాసిన్ చెప్పినట్టు చెప్పారు.

పి. ఎస్. పి. తరపున ఈ చర్చలకు ముగ్గురు ప్రతినిధులు పాల్గొంటారు. వారు పి. ఎస్. పి. అధ్యక్షుడు ఎస్. జి. గోరే, ప్రధాన కార్యదర్శి ప్రేంబాసిన్, దండావతేలు.

ఎస్. ఎస్. పి. తరపున ఐదుగురు ప్రతినిధులు పాల్గొంటారు. వారు శ్రీయుతులు ఎస్. ఎం. జోషి, కర్పూరీ ఠాకూర్, జార్జి ఫెర్నాండెజ్, పి. ఎస్. మండల్, రాంధన్ యాదవ్.

తమిళనాడు ఎన్నికలు: 9 న ప్రారంభం

మద్రాసు, మార్చి 8 : తమిళనాడు శాసనసభ ఎన్నికలు మార్చి 9 వ తేదీ నుండి ప్రారంభమవుతాయి. ఈ ఎన్నికలు ఏప్రిల్ 10 వ తేదీ వరకు జరుగుతాయి. ఏప్రిల్ 21 వ తేదీన స్క్రూటినీ, ఏప్రిల్ 23 వ తేదీన నామినేషన్ తేదీలు ప్రకటించబడుతాయి. మే 4వ తేదీన నామినేషన్ తేదీలు ప్రకటన, మే 12 వ తేదీన పోలింగు జరుగుతుంది. మే 13 వ తేదీన కౌంటింగు, మే 16 వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మరియు నిశ్చయమైన నామినేషన్ పత్రములు ప్రచురణ, పోలింగు కార్యక్రమము మే 24, 26, 28, 30 మరియు జూన్ 1వ తేదీన ఉంటుంది. 869 గ్రామపంచాయితీలో ఎన్నికలు పూర్తి చేస్తారు. మొత్తం 921 గ్రామములకు 52 గ్రామములకు 5 సంవత్సరముల కాలపరిమితి పూర్తి కానందువలన, వాటికి యిదివరకే ఎన్నికలు నిర్వహించి నందువలనను వాటికి యిప్పుడు ఎన్నికలు నిర్వహించుటలేదు.

సభలు-సమావేశాలు

ఆంధ్ర విద్యావిధానం సిండికేట్ సభ్యులు సర్దారయిన శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు (ఎం. ఎల్. సి.) కి 8 వ తేదీ ఉదయం 10—30 గంటలకు ఒంగోలు పురపాలక మందిరంలో వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాసాని వెంకటరత్నం ఆధ్యక్షతన సమావేశం జరుగుతుంది. విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పాల్గొంటారు.

• • •

తెలుగు, లాక్షణ్ణ పింఛనుదారుల సంఘం సర్వసభ్య సమావేశం 8 వ తేదీ సాయంకాలం 4 గంటలకు విజయవాడ గాంధీ నగర్‌లోని పి. బి. వి. వి. హాలులో ఉదయ పాటలతో జరుగుతుంది.

మద్రాసు, మార్చి 8 : రాజ్యసభకు రాష్ట్ర ఎన్నికలలో ఒకవేళ కొత్త కాంగ్రెసు నాయకులు శ్రీ పి. సుబ్రహ్మణ్యం పోటీ చేసినట్లయితే ఆయనకు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మద్దతు వుండబోదని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పి. రామమూర్తి చెప్పారు.

గాంధీ, లెనిన్‌ల పోలిక

జ్ఞానసరాజ్ వివరణ

కొచ్చిన్, మార్చి 8 : మహాత్మా గాంధీ, [illegible] మధ్య అనేక పోలికలు ఉన్నాయనీ, [illegible] మహాత్మా గాంధీ, పాశ్చాత్య మానవ [illegible] పోరాటం [illegible] కొత్త [illegible] తీర్చుకున్నారు శ్రీ జ్ఞానసరాజ్ వివరించారు. నేడ [illegible] అభివర్ణించారు.

[illegible] యువక సేనా సంఘాలవారు మహాత్మా [illegible] ప్రదర్శించిన గ్రంథాన్ని తమకు [illegible] [illegible] శ్రీ జ్ఞానసరాజ్ వివరణ [illegible]

నేపాల్ మంత్రి రాజీనామా

ఖట్మాండు, మార్చి 8: నేపాల్‌లో కీర్తినిధి బిష్ట్ నాయకత్వాన మంత్రివర్గం ఏర్పడి 18 మాసాలు అయింది.

భూసంస్కరణలమంత్రి శ్రీ ఖడ్గబహాదూర్ గురుంగ్ రాజీనామా చేయడంవల్ల మంత్రివర్గంలో తిరిగి మార్పులు రావచ్చునని భావించబడుతున్నది.

శ్రీ గురుంగ్ రాజీనామా నేపాల్ రాజు మహేంద్ర ఆమోదించినట్లు మొన్న ప్రకటన వెలువడింది.

విలేజి లెవెల్ వర్కర్ల నిరసన

భద్రాచలం, మార్చి 8 : 321 పంచాయతీ సమితులలో పనిచేస్తున్న ఏడువేల మంది విలేజి లెవెల్ వర్కర్లు, గ్రామ సేవకులు మార్చి 3వ కోర్కెల దినం పాటించారు. నల్ల బ్యాడ్జీలు ధరించారని రాష్ట్ర విలేజి లెవెల్ వర్కర్ల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు పేర్కొన్నారు.

ముమ్మందు నిరాహార దీక్షలు, అంచల వారీ నిరాహారదీక్ష జరుపుతారట.

ఆంధ్రప్రదేశ్‌లో అభించిన వజ్రాలను హైదరాబాదులో వాణిజ్యశాఖామంత్రి శ్రీ పి. అంకినీడుప్రసాద్ ఈనెల 4 వ తేదీన వేలం పాటలో అమ్మకం చేసిన దృశ్యం



కాల్పులలో యిద్దరి మృతి

కలకత్తాలో దురంతం

కలకత్తా, మార్చి 8 : నేడు కలకత్తాలో ఒక కారు ఒక షాపును ఢీకొన్నది. చుట్టు ప్రక్కలవారు ఈ సంఘటనను చూడడానికి అక్కడికి గుమికూడగా కారులోని వారు కాల్పులు జరిపి పరారయినారని పోలీసులు పేర్కొంటున్నారు. పరిస్థితి గందరగోళంగా తయారయిందట. ఈ కాల్పుల సంఘటనలో ఇద్దరు మరణించారు. కనీసం ఆరుగురు గాయపడినారు. ఒకరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు ఆసుపత్రిలో మరణించారు. ఒక ట్రాఫిక్ కానిస్టేబులుకు తూటా గాయాలు అయినాయి.

'స్కువా' రాకెట్

తుంబా కేంద్రంలో ప్రయోగం

త్రివేంద్రం, మార్చి 8 : తుంబారాకెట్ కేంద్రానికి సంబంధించిన "స్కువా" రాకెట్‌ను వాతావరణ పరిశోధనల నిమిత్తం విజయవంతంగా ప్రయోగించారు.

ఈ రాకెట్ అద్భుతంగా పనిచేస్తున్నదని, వాతావరణంలోని పుష్పాగ్రత "మాగ్నెటోస్ఫియర్" మీద శాస్త్రవాటి వివరాలు భూమికి అందాయి అని తుంబాకేంద్రం అధికారి చెప్పారు.

భారత అణుశక్తి పరిశోధనాసంస్థ, అంతరిక్ష భౌగోళరశోధనాసంస్థల సంయుక్త ఆధ్వర్యాన దీనిని ప్రయోగం జరిగింది. ఈనెల మరో 10 'స్కువా' రాకెట్‌లను ప్రయోగించడం జరుగుతుంది.

ప్రభుత్వ రంగం నిర్వహణలో కొత్త పద్ధతి ఆవశ్యకత

ఢిల్లీ సదస్సులో ఉప రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, మార్చి 8 : సమాజ ప్రయోజనాలను సాధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని లక్ష్యాలను ప్రభుత్వరంగం సంస్థలు విధించేటందుకు వీలుగా ఆ సంస్థలలో ఒక కొత్త పద్ధతిని ఏర్పాటు చేయటం అవసరమని ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ నేడిక్కడ ఉద్బోధించారు.

ప్రభుత్వరంగంలో వినియోగించబడిన ఆర్థిక వనరుల భారీ పరిమాణం వలన ఇట్టి పద్ధతి ఒకటి ఏర్పడటం అత్యవసరం అవుతున్నది అని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగం సంస్థల నిర్వహణ అనే అంశంపై రెండు రోజుల చర్చ సదస్సును ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి పై విధంగా అన్నారు. ఈ సదస్సును ప్రభుత్వ సంస్థల బ్యూరోకు చెందిన మేనేజ్‌మెంటు శిక్షణ సంప్రదింపుసంఘంవారు, చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థవారితో కలిసి ఈ సదస్సును ఏర్పాటుచేశారు. ఇందులో 20 పైగా ప్రభుత్వ రంగం పరిశ్రమలు అగ్రశ్రేణి కార్యనిర్వాహకోద్యోగులు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రభుత్వ ప్రతినిధులు, వృత్తిరీత్యా మేనేజరులు అయినవారు, ప్రయివేటు రంగానికి చెందిన అకౌంటెంట్‌లు ఈ రెండు రోజుల గోష్ఠిలో పాల్గొంటున్నారు..

శ్రీ పాఠక్ ఇలా అన్నారు : ప్రభుత్వరంగం సంస్థలకు ఆదర్శాలు అవ్యక్తులు ఉన్నతమైనవి. అయితే, కొన్ని రోజులుగా వాటి అభివృద్ధికి ఆటంకం ఏర్పడిన మాట కాదనే వీలులేదు. మొదట దానికి పోటీ మార్కెట్ లేకపోవటం వలన సమర్థవంతమైన ఉత్పత్తి చేసేందుకు ప్రోత్సాహం లేదు.

ప్రయివేటు రంగంతో పోల్చితే, ప్రభుత్వ రంగంలోని నిర్వహణా సిబ్బంది పరిణామాలపై అంత శ్రద్ధ లేనివారనీ, సబంధం లేనట్లుగా వ్యవహరించుతారనీ అనుకోటం జరుగుతున్నది. ప్రభుత్వరంగంలో ఉద్యోగ భద్రత వుండడే భావం ఈ వైఖరికి కారణం అని కొందరు భావిస్తున్నారు. మేనేజిమెంటుకు అతీతంగా పై స్థాయిలో ఉన్నవారిపై నిర్ణయ భారం వుండటంచేత మేనేజిమెంటుపై ఎట్టి బాధ్యత మోపే అవకాశం లేదనే వాదనకూడా ఒకటి ఉన్నది. ప్రభుత్వ రంగంలో ప్రతాధనం వినియోగించబడుతుండు వలన ఆరంగంలో ఖచ్చితమైన లెక్కలు తేల్చి చెప్పటం కష్ట అవశ్యకం.

నిర్వహణ కార్యక్రమంలో మేనేజిమెంటుకు అత్యధిక స్వేచ్ఛను ఇచ్చి, ఫలితాలకు జవాబుదారీగా వుంచటం ఉత్తమ పద్ధతిగా యుక్తం తోస్తున్నట్లు ఉపరాష్ట్రపతి తెలియజేశారు.

ది ఇంపీరియల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

తమచే విక్రయించబడుచున్న ఈక్రింది బ్రాండ్ల సిగరెట్ల మరియు పొగాకుల ధరను ప్రకటించుచున్నారు.

సిగరెట్లు		రు. పై.
ఇండియా కింగ్స్ ఫిల్టర్ టిప్డ్	20 s	3-70
ప్లేయర్స్ మీడియం నేవీ కట్	10 s	1-65
ప్లేయర్స్ గోల్డ్ లీఫ్ ఫిల్టర్ టిప్డ్	20 s	3-25
ప్లేయర్స్ గోల్డ్ లీఫ్ ఫిల్టర్ టిప్డ్	10 s	1-63
విల్స్ గోల్డ్ ఫ్లేక్ ఫిల్టర్ కింగ్స్	20 s	3-20
విల్స్ గోల్డ్ ఫ్లేక్	20 s	3-20
విల్స్ గోల్డ్ ఫ్లేక్	10 s	1-60
కాప్‌స్టన్ మీడియం	10 s	1-30
విల్స్ ఫిల్టర్ కింగ్స్	20 s	2-20
విల్స్ ఫిల్టర్ కింగ్స్	10 s	1-10
విల్స్ నేవీ కట్	10 s	1-00
విల్స్ ఫిల్టర్ టిప్డ్	20 s	2-00
విల్స్ ఫిల్టర్ టిప్డ్	10 s	1-00
విన్‌డ్సర్ ఫిల్టర్ టిప్డ్	20 s	1-15
విన్‌డ్సర్ ఫిల్టర్ టిప్డ్	10 s	0-58
బర్కిలీ	10 s	0-58
పిలర్స్	10 s	0-58
బ్రిస్టల్ ఫిల్టర్ టిప్డ్	10 s	0-58
కాప్‌స్టన్ మాగ్నం	10 s	0-58
సిమ్లా ఫిల్టర్ టిప్డ్	20 s	1-10
సిమ్లా ఫిల్టర్ టిప్డ్	10 s	0-55
విల్స్ 99	10 s	0-48
ప్లేయర్స్ నేవీ బ్లూ	10 s	0-48
ఎంబసీ	10 s	0-48
రెక్స్	10 s	0-48
పానిడ్యూ	10 s	0-40
అక్బర్ షా	10 s	0-38
ఎలిఫెంట్	10 s	0-38
బియర్స్ స్పెషల్స్	10 s	0-33
పాకింగ్ షా	10 s	0-33
పాకింగ్ షా టిప్డ్	10 s	0-33
స్టార్	10 s	0-33
రెడ్ లాంప్	10 s	0-33
టెలిగ్రాఫ్	10 s	0-30
రెడ్ బర్డ్	10 s	0-30
రెడ్ బర్డ్ టిప్డ్	10 s	0-30
బ్యాట్	10 s	0-30
టుబాకోస్ (ఫ్లేక్స్)		
కాప్‌స్టన్ నేవీకట్ మీడియం	50 గ్రా.	5-00
కాప్‌స్టన్ నేవీకట్ మీడియం	20 గ్రా.	2-20
కాప్‌స్టన్ నేవీకట్ మీడియం ఫైన్ కట్	50 గ్రా.	5-00
కూలీ కట్ ఫ్లాగ్	50 గ్రా.	3-75
విల్స్ నేవీ కట్	50 గ్రా.	3-00
విల్స్ నేవీ కట్	20 గ్రా.	1-30
విల్స్ నేవీ కట్ ఫైన్ కట్	50 గ్రా.	3-00
టుబాకోస్ (మిక్చర్)		
బియర్స్ వర్జీనియా బర్డ్స్ ఐ	50 గ్రా.	3-50
బ్లాక్ ప్రిన్స్	25 గ్రా.	0-70

పై ధరలు యెచ్చుతెచ్చుట స్థానికపు పన్నులు అమలులోనున్నవో వానికి తగినట్లు లోబడియుండును.

సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికితే వంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు వుతికిన దానికంటే ఎక్కువ తెల్లదనం బట్టకు కలుగుతుంది

ఈ శాస్త్రీయ పోలిక చూడండి

2 పక్కలా మాసిన గుడ్డలను తీసుకోండి. వాటిలో ఒక దానిని ఏ పౌడరో కాకుండా సూపర్ సర్ఫ్‌తో వుతకండి. తరువాత దానిని మరల వుతకండి.

ఇప్పుడు మరియొక దుస్తును ఒక్కసారే వుతకండి సూపర్ సర్ఫ్‌లో (కి పెద్ద వెంకాయ పరిమాణంగా అత్యధికంగా పీల్చబడుతుంది.)

సూపర్ సర్ఫ్‌లో ఒక్కసారి వుతికిన పట్టు దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు సార్లు వుతికిన పట్టుల కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నవని ఏవుంటైన లేబొరేటరీ శోధనలు మరల మరల నిరూపించాయి. రెండవ రకమును కోరకండి. భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్ : సూపర్ సర్ఫ్ అదగండి. (సూపర్ సర్ఫ్ అనే గుర్తుగల ప్యాకెట్ లోను, ప్యాకింగ్‌లోను మాత్రమే అమ్మబడుతున్నది.)

సూపర్ సర్ఫ్‌లో ఒక్కసారి వుతకండి.

అద్భుతమైనదే చూడండి

సూపర్ సర్ఫ్ అధికమైన పెట్టెలో కూడా లభ్యమవుతుంది

(మీరు ఉపయోగించే పౌడరుకు సూపర్ సర్ఫ్‌ను కలుపుకోండి)

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

రాష్ట్ర ప్రణాళికలు అమలు తీరు

శాసన మండలిలో విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 8:4వతేదీఉదయం శాసన మండలిలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో జనసంఘం సభ్యులు శ్రీ వి. రామారావు ప్రసంగిస్తూ, అమలు చేయని ఏడవాలే మనం ప్రణాళికలో తేరుస్తున్నామని విమర్శించారు. నాలుగవ ప్రణాళికలో నైనా కేవలం అమలు చేయగలిగినవే ఉంచండి. లేకపోతే ఏమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి అని ఆయన కోరారు.

కోర్టులను, వాటి తీర్పులను గౌరవించక పోవడం, వాటిని చులకన చేయడం, ఉల్లంఘించడం ఇటీవల తరచుగా జరుగుతున్నదనీ, దేశంలో కొందరు మంత్రులు, అధికారులు కూడా ఇలా ప్రవర్తించడంవల్ల వారికి కోర్టు ధిక్కారపు నోటీసులు కూడా జారీ చేయబడుతున్నాయన్నారు. ఇలుపించబడ్డవారు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమనీ, ఏరి పాలనా సామర్థ్యం కూడా కుంటు పడుతుందనీ ఆయన హెచ్చరించారు.

దక్షిణ మధ్యప్రాంతాలతో చాలా అవకతవకలు జరుగుతున్నాయనీ, ఆంధ్రులకు కాక ఇతరులు ఇక్కడ ఎక్కువ అవకాశాలు అభిస్తున్నాయనీ అన్నారు. కైత్రేసు వ్యాపార పార్టనరింగ్ యూనిట్ నెలకొల్పితే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునన్నారు.

కేంద్రం నుండి తెప్పించుకోడానికి అవకాశం ఉన్న ఆర్థిక సహాయం విషయంలో మన ప్రభుత్వం తగినంతగా జవాబుదారీతనం చేయడం లేదని ఆరోపించారు. అందువల్ల మనకు రావాల్సినదానికి అవకాశం ఉన్న వాటిని అందుకోవడం సాధ్యమవుతుంది అని స్పష్టం చేశారు.

వ్యవసాయానికి కావలసిన యంత్రాలు, రైతులకు సరఫరా చేస్తున్నామని అసెంబ్లీలో ఎన్నోసార్లు మంత్రి కాశీ సాధ్యమవుతుందని చాలా దెబ్బతిన్నారని అన్నారు. [illegible] అనేక ఋణాలు పరాయాలు రాకుండా ప్రయత్నిస్తున్నారు.

పంచాయతీరాజ్య సంస్థలలో రాజకీయం చాలా అధ్వాన్నంగా అయిపోతున్నదన్నారు. పరిశ్రమల విషయంలో మనలాంటి పారిశ్రామిక వేత్తలకు మన ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నారు. వారినందరినీ పిలిచి వివిధ పరిశ్రమలను స్థాపించడంవల్ల వారికి కలిగే లాభాల గురించి చర్చించడం అవసరమన్నారు.

హరిజన సంక్షేమం అంటూనా, వారికి ప్రత్యేకంగా గూడెములు నిర్మించితే పంద సంవత్సరాలైనా అంటరానితనం పోదనీ, అలాకాక చౌక గృహనిర్మాణ పథకాలతో పట్టణాల మధ్యలోనే మిగతా కులాలవారు నివసించే చోటనే వారికికూడా గృహాలు నిర్మించాలన్నారు. హరిజన విద్యార్థి వసతి గృహాలలో నివసించే విద్యార్థులలో ఒకసారి చబ్బు అంటే ఏర్పాటు చేయాలని, మేనేజర్లు అంతా "స్పాట్" చేయడం జరుగుతున్నదనీ అన్నారు. బాలికల వసతిగృహ నిర్వహణ గ్రామ్ పంచాయితీ మెంట్ చేతులలోకాక ప్రభుత్వ సిబ్బంది మెంటులో ఉండాలని కోరారు.

శ్రీ పాండుబస్యం (కాంగ్రెసు) ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజల చేతులలో ఉండవలసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి, డా. చెన్నారెడ్డి వంటి నేత భావాలపట్ల ఆదరాభిమానాలు ఉంచుతూ ఉన్నారు. జనవ్యాప్తీకరణ అంటే ఏమిటి? అని ప్రశ్నించి, ప్రజలచే ఎన్నికైన శాసన సభ్యుల అభిప్రాయం ప్రజాభిప్రాయం కాదా అని సమాధానం చెప్పారు. 1956 నుండి 1969 వరకు అనేక రంగాలలో తెలంగాణా ప్రాంతం సాధించిన అభివృద్ధిని ఆయన వివరించారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కాలేదనడం కేవలం వినాడనేనని, అమాయకులైన ప్రజలను మోసం చేయడమే నని స్పష్టం చేశారు.

శ్రీ వి. రామలింగారెడ్డి (వ. జ. ఎం.) మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపాలన తీరుతెన్నులపై ఆరోపించారు. భార్యా సంపదం నిరోధక ఎలా అమలాపరుచుకోవాలనీ, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటే సరిపోదనీ అన్నారు. నాగార్జునసాగర్ కాలువ, ఎడమ కాలువలకు నీరు బయటకు వెళ్ళిపోవటం వలన తాగునీటి సమస్య ఏర్పడుతుందని అన్నారు.

అద్భుతమైన రుచి ఒక లక్షణమైతే

బలవర్ధకమైన పోషకత్వం మరో శ్రేష్ఠమైన లక్షణం

ఒహ్! కరకరలాడిస్తూ తినటం పోషణ పొందటం ఎంత బాగుంటుంది!
పార్లే గ్లూకో బిస్కట్లలో పాలు, గోధుమ పంచదారల్లో సారం, అత్యధికంగా ప్రోటీన్లు విటమిన్లూ కూడా ఉన్నాయి.

అందుకే

పార్లే గ్లూకో బిస్కట్లు

భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు.

ప్రత్యేకంగా పిల్లలకి మంచివైనాయంటే వింతేం లేదు.

everest/901/PP/11

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao. at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5296.